నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

మంగళవారం 01 ఆగస్టు 2023 | 1

గోదావరి ముంపు ప్రాంతాల్లో పొదెం పర్యటన



నవతెలంగాణ-వెంకటాపురం

గోదావరి ముంపుప్రాంతాల్లో భద్రాచలం ఎమ్మెల్యే పొందేం వీరయ్య సోమవారం పర్యటించారు. గోదావరి వరదల కారణంగా అబ్బాయిగుడెం వద్ద కొట్టుక పోయిన భద్రాచలం-వెంకటాపురం ప్రధాన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని రోడ్ల భవనాల శాఖ అధికారుల ను ఆదేశించారు.పాత్రపురం పంచాయితీ లోని టేకులబోరు, వెంగళరావుపేట గ్రామాల్లో పర్యటించారు.ముంపు బాధితుల సమస్యలు ఆడిగి తెలుసుకున్నారు. ముంపుప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం కావాలని పలు మార్లు ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళ్లినట్లు వివరించారు.ముంపుప్రాంతా ల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ , టిపిసిసి మెంబర్, ఎల్డిఎంఆర్సి కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్ ,బ్లాక్ అధ్యక్షులు చిడం సాంబశివరావు , రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా రామోజు రమేష్



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా రామోజు రమేష్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించి అనంతరం జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఖమ్మ ట్రాఫిక్ ఏసీపీగా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పొంది భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా బదిలీపై వచ్చారు. రామోజు రమేష్ 1989 లో ఎస్సై గా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. ఎస్సైగా మధిర, దమ్మ పేట, మణుగూరు, అశ్వరావు పేట, చింతూరు లో పనిచేశారు. సీఐగా భద్రాచలం, చింతూరు, ట్రాఫిక్ సిఐ, ఏసీబీ సీఐగా పనిచేశారు. ఏసిపి గా హైదరాబాద్, చౌటుప్పల్, ట్రాఫిక్, ఖమ్మం రూరల్ లో పనిచేశారు. అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రామో జు రమేష్ కు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.















కదం తొక్కిన జీపీ కార్మికులు

మహా ప్రదర్శన, కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

నవతెలంగాణ-జనగామ/వరంగల్/సుబేదారి/ ములుగు/ మహబూబాబాద్

తమ బతుతుకులు బాగుపడతాయని గ్రామపంచాయతీ కార్మికులు కధం తొక్కారు. 26 రోజుల నుండి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో విధులను బహిష్కరించి రోడ్ ఎక్కారు. జనగామ జిల్లా నలు మూలల నుండి వేలాది మంది గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం ఉదయాన్నే రైల్వే స్టేషన్ చేరుకున్నారు. రైల్వేస్టేషన్ వద్ద డప్పు చప్పులతో ఆటపాటలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైల్వేస్టేషన్ నుండి ప్రారంభమై కలెక్టరేట్ వరకు మహా ప్రదర్శన నెహ్రూ పార్కు మీదుగా ఆర్టీసీ చౌరస్తా కలెక్టరేట్ వరకు చేరుకుంది. ఈ మహా ప్రదర్శన ర్యాలీలో వేలాదిమంది గ్రామపంచాయతీ కార్మికులు కార్మిక దుస్తులు ధరించి ఆటపాటలు డప్పుల సప్పులతో మహిళా కార్మికులు చీపురుల చేతపట్టి నిరసన తెలుపుతూ ప్రదర్శన సాగింది. ఈ క్రమంలో కార్మిక సంఘం నాయకులు స్థానిక ఆర్టీసీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ గోడును వివరించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు, జేఏసీ జిల్లా కన్వీనర్లు గూడూరు భాస్కర్ ఎం మల్లాచారి మాట్లాడుతూ.... 26 రోజుల నుండి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దయాకర్‌రావు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను అణచివేయడం కోసం పాలకుర్తిలో సమ్మె చేయకుండా మంత్రి దయాకర్‌రావు గ్రామ పంచాయతీ కార్మికులను బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదన్నారు. సమ్మె రాజ్యాంగ బద్దంగా చట్టబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామ పంచాయతీ సమ్మె డిమాండ్లు పరిష్కరించకుంటే ప్రభుత్వం గద్దె దిగే వరకు గ్రామపంచాయతీ కార్మికుల పోరాడుతారని హెచ్చరించారు. గ్రామపంచాయతీలో నిర్వహించిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి అనేక ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికుల వద్దకు డీపీఓ సూపరింటెండెంట్ వచ్చి వినతి పత్రాన్ని తీసుకున్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సమ్మె డిమాండ్‌లను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని జేఏసీ నాయకులు ఈకోరారు. జిల్లాలో పంచాయతీ సిబ్బందిని సమ్మెకు రాకుండా బెదిరిస్తున్న పంచాయతీ కార్యదర్శుల పై సర్పంచులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని డీపీఓ హామీ ఇచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, నాయకులు కోడెపాక యాకయ్య, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా మండల నాయకులు నారోజు రామచంద్రు, బత్తిని వెంకన్న, పగిడిపల్లి మల్లేష్, బి కొమురెల్లి, కే రాజు, గుర్రం లాజర్, కృష్ణ, టి యాకూబ్, రాజేష్, సత్యనారాయణ, రాజు, వివేక్, క్రాంతి , గుర్రం ఆనందం, రతన్ సింగ్, రామ్ నారాయణ, బాల నరసయ్య, వివిధ మండలాల నుండి వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

వరంగల్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ చాగంటి వెంకటయ్య అన్నారు. ఏకశిలా పార్కు నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం భారీ ర్యాలీ ప్రదర్శించి గంటపాటు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించారు. పోలీసులు జిపి సిబ్బందిని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెళ్లి వినతి పత్రం ఇచ్చేందుకు అనుమతి లేదంటూ పోలీసులు నిరాకరించారు. అనంతరం ఐదుగురు సీఐటీయూ నాయకులు వెళ్లి వరంగల్ జిల్లా అదన కలెక్టర్ శ్రీవత్సను కలసి వినతి పత్రం అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జీపీ సిబ్బంది సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులులతోపాటు ఆరోగ్య సేవలందింస్తున్నారని, కరోనా సమయంలో సేవలందించారన్నారు. వారిని విస్మరించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని తరగతుల ఉద్యోగులకు 11వ పీ ఆర్ సీ ప్రకారం 30 శాతం వేతనాలు పెంచి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కేవలం వెయ్యి రూపాయలు పెంచి చేతులు దులుపుకుందని అన్నారు. కనీస వేతనం రూ.19 వేలు అమలు చేయాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ. 15600, పంప్ ఆపరేటర్, ఎలక్ట్రిషన్లకు రూ.19500 వేతనం చెల్లించాలని కోరారు. 51 జీవో సవరించి చేయాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అభధాశ అశోక్, సిఐటియు జిల్లా నాయకులు సింగారం బాబు, ప్రభాకర్, నలిగింటి రత్నమాల, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, ఉస్మాన్, బిక్షపతి, నరేష్, ఈదునూరి సాయిలు, దొమ్మటి వెంకన్న, నకిరేకంటి రామచందర్, రమేష్ అబ్బాస్ రాజేందర్, స్వామి, అలీ తదితరులు పాల్గొన్నారు.

రూ.15వేల600 పెంచాలి : టి ఉప్పలయ్య

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టనట్లు కూడా లేదని వారికి కనీస వేతనం రూ 15,600 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు సదానందం, టి ఉప్పలయ్య, కర్రె బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాని ఉద్దేశించి వారు మాట్లాడారు. గత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇదే కార్మికులకు రూ.18000 వేలు ఇస్తుంటే, ఇక్కడ మాత్రం రూ.8500 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర జేఏసీ నాయకులతో మాట్లాడి, జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సమ్మెను విరమింప చేయాలని కోరారు. లేదంటే రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు మెమోరాండం సమర్పించారు. ఐలయ్య, చిరంజీవి, వెంకటేశు, మల్లారెడ్డి, యాకోబు, నరేష్, సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, బీసీ డబ్ల్యూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు భానోతు వెంకన్న, కూస, రాజేష్, వల్లపు రాజు, బొంతకొమురెల్లి పాల్గొన్నారు.

సమ్మెను మరింత ఉధృతం చేస్తాం

26 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ, ఏఐటియుసి, ఐఎఫ్టియు సంఘాల జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్, బిల్లకంటి సూర్యం, శివారపు శ్రీధర్, హెచ్. లింగ్యా హెచ్చరించారు. గ్రామ పంచాయితీ కార్మికులు సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుండి ధర్నా చౌక్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. జీపీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. బయటి వ్యక్తులతో పనులు చేయిస్తూ ఘర్షణ వాతావరణం సృష్టించడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రతినిధి బందం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, యస్.కే మదార్, కొత్తపల్లి రవి గ్రామపంచాయితీ యూనియన్ నాయకులు అశోక్, సుధాకర్, లతీఫ్, మజూర్అలీ, ముధాకర్, జానీ, ఎల్లయ్య, భీమ్, రాజమల్లు, బిక్కు, కుమారస్వామి, దాసు, మంగిలాల్, కనకలక్ష్మీ, సంధ్యారాణి, మొహినుద్దిన్, సిఐటియు మండల కన్వీనర్లు నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె పరిష్కరించాలి : రత్నం రాజేందర్

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని కోరుతూ జిల్లా కేంద్రంలో డిఎల్ఆర్ ఫంక్షన్ హల్ నుండి డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ చేస్తూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వదిలినట్టు పోటీ కార్మికులను పెట్టి మా పొట్ట కొట్టొద్దు అన్నందుకే ఎక్కడ లేని విధంగా సర్క్యులర్ ఇచ్చి అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. ఆ కేసులను ఉపసంహరించుకోవాలని అన్నారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను సమ్మె చేయకుండా అదుపు చేస్తే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తామని, సర్పంచులకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు ఇప్పిస్తామని రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యము ఎక్కడికక్కడ నిలిచిపోయి ప్రజలందరూ విష జ్వరాలతో కొట్టుమిట్టాడుతున్న మొండి వైఖరి ప్రదర్శించడం దుర్మార్గమన్నారు. చర్చల పేరుతో ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలిచి ఎలాంటి హామీ ఇవ్వకుండా చర్చలు విఫలం చేసిన చరిత్ర రాష్ట్ర ప్రభుత్వాన్నిదన్నారు. సమ్మె విరమణ కోసం కషి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రగతి భవన్ ముట్టడితోపాటు ప్రజాప్రతినిధులు ఇండ్ల ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎండి అంజాద్ పాషా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండె బోయిన రవి గౌడ్, ఎంఈఎఫ్ నాయకుడు నెమలి నరసయ్య మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకుడు జన్ను రవి, ముంజలా బిక్షపతి, తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి మాట్లాడారు. సిఐ టియు జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నరసింహాచారి, జిల్లా సహాయ కార్యదర్శి కావేరి సుధాకర్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు రఘు, సదయ్య, శ్రీను, సతీష్, జితేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని మల్యాల, కొండాయి గ్రామాలను వరదలు ముంచెత్తి గిరిజన కుటుంబాలను చిన్నాభిన్నం చేశాయని, ప్రస్తుతం వారు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుండగా సోమవారం సీపీఐ(ఎం) రాష్ట్ర బృందం ఆ వరద ప్రాంతాలను ఇండ్లను పరిశీలించి వరద బాధితులను పలకరించింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా వర్షాలు పడడంవల్ల దాదాపు రెండు వేల ఇండ్లు దెబ్బతిన్నాయని, 500 పూర్తిగా నేలమట్టమయ్యాయని పేర్కొన్నారు. ఈ వర్షాల వల్ల ఇప్పటికే 13 మంది చనిపోయినారని ఇండ్లు పూర్తిగా మునిగి పోయాయని తెలిపారు. ఇల్లు కూలిన దిగులుతో కొండాయి గ్రామానికి చెందిన కోకిల బాబు గుండెపోటుతో మరణించడం విషాదకరం అన్నారు. మరణించిన కుటుంబాలకు 25 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు మండలాలు 16 గ్రామాలలో వేలాది ఎకరాలు పంటలు నష్టపోయాయని ,ఇసుక మేటలువేశాయని తెలిపారు. ఇసుక మేటలు వేసిన పొలాలకు 50,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్యాల, కొండాయి గ్రామాల ఇండ్లను ప్రత్యామ్నాయంగా వేరే చోటికి మార్చాలని గ్రామస్తులు పేర్కొంటున్నారని ప్రభుత్వ ఆ దిశగా ఆలోచించాలని ప్రభుత్వానికి సూచించారు. సర్వే చేసి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కూడా వరద బాధితులకు సహాయ సహకారాలు అందిసుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డీజీ నరసింహారావు, సూడి కృష్ణారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యుడు, తుమ్మల వెంకటరెడ్డి జిల్లా కార్యదర్శి, బి రెడ్డి సాంబశివ సీపీ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ దావూద్, గొంది రాజేష్, నర్రా శివప్రసాద్, జాగటి చిన్న, రవి తదితరులు పాల్గొన్నారు

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-భూపాలపల్లి

వరద కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీగా నష్టం జరిగిందని తెలిపారు. భూపాలపల్లి మండలం లోని మొరంచపల్లిలో 195 ఇండ్లల్లో స్థిరనివాసాలు 320 కుటుంబాలు, 1200 మంది జనాభా ఉందన్నారు. ప్రతి ఇంట్లో 5 నుండి 20 బస్తాల వరకు బియ్యం, ధాన్యం తడిసి పోయాయని తెలిపారు. ఎరువుల బస్తాలు కరిగిపోయని, 950 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వరదల్లో నలుగురు కొట్టుకుపోయారని, ఇప్పటివరకు మూడు మృతదేహాలు దొరికాయని ఇంకొకరి ఆచూకీ దొరకడం లేదన్నారు. ఇండ్లల్లోని వస్తువులు తడిచి నిరుపయోగంగా మారాయన్నారు. 159 గేదలు చనిపోయాయని, గడ్డివాములు కొట్టుకపోయాయని, మొరంచపల్లి జాతీయ రహదారి ఐదు చోట్ల రోడ్డు తెగిపోయిందన్నారు. ఇతర మండలాల్లో చెరువులు రోడ్లు తెగిపోయాయన్నారు. 100 మంది రైతుల పిండి బస్తాలు కొట్టుకపోయాయని, 200 మంది కౌలు రైతుల పొలాలు ఇసుకమేటలేశాయని తెలిపారు. రేగొండ మండలంలోని చిన్నకోడపాక చెరువు తెగిపోయిందని, 1500 ఎకరాల పొలాలకు పారకం లేకుండా పోయిందన్నారు. టేకుమట్ల రాఘవరెడ్డి పేట బ్రిడ్జి కొట్టుకుపోవడంతో రవాణా పూర్తిగా స్తంభించిపోయిందన్నారు. కాటారం మండలం అన్నారం సరస్వతి బ్యారేజీ బ్యాక్ వాటర్ వల్ల దామరకుంట గ్రామాలు మునిగిపోయాయన్నారు. మహ ముత్తారం మండలం మండలంలోని మిర్చి పత్తి 500 ఎకరాలకు నష్టం వచ్చిందన్నారు. మహాదేవపూర్ మండలం 20 ఎకరాల పత్తి నష్టం జరిగిందని, కాళేశ్వరంలో పదిమంది చిరు వ్యాపారులకు గోదావరి ముంచెత్తి పునరావాసంలో ఉంటున్నారు. పలిమెల మండలంలోని ముకునూరు లక్ష్మి పురం మధ్య రోడ్డు తేగిందని, లెంకల గడ్డ గ్రామంలో 1000 ఎకరాలకు పత్తి పంట నష్టం వాటిలిందన్నారు. మల్హర్రావు మండలం లో 400 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి అక్కడి ప్రజలు చీకట్లో మగ్గుతున్నారని తెలిపారు. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి జిల్లా ప్రజలకు రైతాంగానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాజయ్య, చెన్నూరి రమేష్, ఆకుదారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒడిపిలవంచలో దారుణం

భార్యను రోకలి బండతో కొట్టి హతమార్చిన భర్త

నవతెలంగాణ- కాటారం

భార్య భర్తల మధ్య అదనపు వరకట్నం గొడవ భార్య హత్యకు దారి తీసింది. భార్య ను హత్య చేసిన భర్త ప్రమాదవశాత్తు కాలు జారిపడి మృతి చెందినట్లు చిత్రీకరించాడు. పూర్తి వివరాలకోళ్లే... కాటారం మండలం ఒడిపిల్లవంచ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన సంఘటనలో చిగురు సంధ్య ను భర్త చిగురు గణేష్ రోకలిబండతో కొట్టి చంపినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. గారెపల్లి గ్రామానికి చెందిన చింత చంద్రయ్య కూతురు సంధ్యతో ఒడిపిలవంచ గ్రామా నికి చెందిన చిగురు గణేష్ కు ఏడు సంవత్సరాల క్రితం కట్న కానుకలు ఇచ్చి వివాహం జరిపించారు. వీరి అన్యోన్య కాపురానికి పాప, బాబు ఇద్దరు పిల్లలు జన్మించారు. చిగురు గణేష్ ఉన్నత చదువులు చదివి గారెపెల్లి గాయత్రి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. అదనపు కట్నం తేవాలని, భార్య వ్యవహార శైలిపై అనుమానంతో తరచుగా గొడవలు జరుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత కొన్ని రోజుల నుండి తల్లి గారి ఇంటి వద్దనే ఉన్న సంధ్య ఇటీవల ఒడిపిల్లవంచ గ్రామ దేవతల కొలుపు ఉండ డంతో గణేష్ తన ఇంటికి తీసుకుపోయినట్లు తెలిసిం ది. కాటారం సీఐ రంజిత్ రావు, ఎస్సై అభినవ్ సం ఘటన స్థలికి చేరుకొని హత్య వివరాలను సేకరించి మృతదేహాన్ని మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు.

హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలో2019 లో తన భార్య మోటం లత ను గొంతు పిసికి చంపిన కేసులో భర్త మోటం సదయ్యకు జీవిత ఖైదుతోపాటు 2 సం వత్సరాల అదనంగా జైలు శిక్ష రూ.12,000 జరిమానా విధిస్తూ భూపాలపల్లి ప్రిన్సిపల్, జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి పి నారాయణ బాబు సోమవారం సంచలన తీర్పు ఇచ్చారు. మృతురాలి తల్లి బండి ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019లో అప్పటి చిట్యాల సీఐ సాయిరమణ కేసు నమోదు చేసిన పోలీ సులు కోర్టులో సాక్షాదారాలతో సహా ఛార్జ్ షీట్ దా ఖలు చేశారు.ఈ కేసును కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు జి శివరాజు సమర్థవంతంగా వాదనలు విని పించగా, ఇప్పటి చిట్యాల సీఐ వేణు చందర్, రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ జ్యోతిలు సాక్షులను కోర్టులో హాజరు పరిచి, సరైన బ్రీఫింగ్ ఇస్తూ కోర్టులో సాక్ష్యం చెప్పేలా చేశారు. నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విషయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన అప్పటి సీఐ సాయి రమణ, పీపీ శివ రాజు, ఇప్పటి సీఐ వేణు చందర్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి , సిడిఓ జ్యోతి, సమన్స్ హెూంగార్డు కుమార్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అభినందించారు.


హై అలర్ట్



మావోయిస్టుల ఫొటోలతో కూడిన గోడపత్రాలు విడుదల
కనిపిస్తే సమాచారం ఇవ్వండి
గిరిజన గ్రామాల్లో పోలీసుల విస్తృత ప్రచారం
ముమ్మరంగా వాహనాల తనిఖీలు, గిరిజన పల్లెల్లో జల్లెడ

నవతెలంగాణ-వెంకటాపురం

ఈ నెల 28 నుంచి ఆగస్ట్ 3 వరకు అమర వీరుల సంస్మరణ వారాన్ని పాటించాలి అంటు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వెంకటాపురం సర్కిల్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏజన్సీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఏజన్సీని అప్రమత్తం చేశారు. ఏజన్సీలోని అన్ని పంచాయతీ ల్లోని ప్రధాన కూడళ్లలో, గిరిజన గ్రామాల్లో మావోయిస్టుల చిత్రపటాలతో కూడిన గోడపత్రాలను పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ చిత్రపటాలలో ఉన్న వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే సమాచారం అందివ్వాలని గ్రామస్థులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడం తో పాటు ప్రోత్సాహకాలు అందిస్తామని వివరిస్తున్నారు. మావోయిస్టుల అమరవీరుల సంస్కరణ వారాన్ని మావోయిస్టులు జరుపుకోవాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ ఆదేశాల మేరకు వెంకటాపురం,వాజేడు,పేరూరు స్టేషన్ ల పరిధిలో ఎస్సైలు ఆర్.అశోక్, వేంకటేశ్వర్లు, రమేష్ లు ముమ్మర తనిఖీలు చేపట్టారు. 163 జాతీయ రహదారి, భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారిపై నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నారు.వాహనాలకు సంబందించిన పాత్రలు, ప్రయాణీకుల ఆదార్ కార్డులు, వారి వివరాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఛత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతం నుండి తెలంగాణ లోకి మావోయిస్టులు ప్రవేశించే ప్రమాదం ఉందనే ఉన్నతాధికారుల ఆదేశంతో ముందస్తూ చర్యల్లో భాగంగా పోలీసులు, సీఆర్పీఎఫ్, ప్రత్యేక బలగాలు అడవుల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. సరిహద్దు గిరిజన గ్రామాల్లో గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఏక్షణం ఎంజరుగుతుందో అని ఏజన్సీ గిరిజనులు బిక్కుబిక్కుమంటున్నారు.



బాధితులను ఆదుకుని పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

వరదల వల్ల సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన కొండాయ్ ,మల్యాల గ్రామ వరద బాధితులందరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. కూలిన ప్రతి ఇంటికి లక్ష రూపాయలు ఇవ్వాలని, మృతి చెందిన కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. నిరాశ్రయులుగా మారిన వరద బాధితులకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిత్య వసర సరుకులు వరద బాధితులకు అందించింది. కాగా సోమవారం కొండాయి గ్రామానికి సరుకులను తరలించారు. దొడ్ల గ్రామంలో 40 కుటుంబాలకు, కోండాయిలో 270 కుటుంబాలకు, మల్యాలలో 40 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి బియ్యం, బట్టలు పం పిణీ చేశారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటానని సీతక్క తెలిపారు.ఇల్లు కోల్పోయిన బాధితులకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని, ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించి ఆదుకోవాలన్నారు. మొత్తం ఆస్తి నష్టం ఎంతమేరకు జరిగిందనేది అంచనా వేసి కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. బాధితులకు నష్ట పరిహారం అందించేలా చూడాలన్నారు. ప్రభుత్వం కూడా వెంటనే చొరవ చూపి ఇప్పటికే వరదల వల్ల అతలా కుతలం అయిన వారినీ జీవితాన్ని కోల్పోయిన వారిని ఆదుకోవాలని, పంట నష్టపోయిన ఇసుక మెటల్ పోసిన రైతులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్య క్షులు పైడాకుల అశోక్,జిల్లా అసెంబ్లీ కోర్డినే టర్ ఇర్సవడ్ల వెంకన్న ,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,ఎంపీటీసీ గుడ్ల శ్రీలత-దేవేందర్, జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్,బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు,మండల ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లయ్య పాల్గొన్నారు. మహిళా మండల అధ్యక్షురాలు ఉపసర్పంచ్ అరుణ, అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన అధికారులకు సన్మానం



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో ఏజీఎం గా సేవలందించిన ఎస్. రామలింగం, డీజీఎం (సివిల్) సత్యనారాయణ, బి. అశోక్ జేఈ (సివిల్) లను సోమవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వారు ముగ్గురు సంస్థకు చేసిన సేవలను కొనియాడారు, వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

పదవి విరమణ పొందిన అధికారికి సన్మానం



నవతెలంగాణ-కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో ఏజీఎంగా సేవలందించిన ఎస్. రామలింగం సోమవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రామలింగం సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి సత్వరంగా పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితుల నుంచి 14 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల్లో వద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదు వచ్చాయి,. అదేవిధంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఆదేశించారు.

సత్వర పరిష్కార మార్గం చూపాలి

ఆర్డీఓ కే సత్యపాల్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని ఆర్డీఓ కే సత్యపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ భాస్కర్ తో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ ప్రకాష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అధికారి రాములు, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి వెంకటరమణ చారి, ఏటీడీవో దేశిరం, జిల్లా మార్కెటింగ్ అధికారి సుచరిత, ఎల్డీఎం రాజ్ కుమార్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సర్దార్ సింగ్, సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఊరట్టం ఆశ్రమ పాఠశాలను పీఓ అంకిత్ సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

విస్తారంగా కురిసిన వర్షాలకు జంపన్న వాగు ఉప్పంగడంతో ఊరట్టం గ్రామం జలదిగ్బంధంలో ఉన్న సంగతి విధితమే. ఊరట్టం ఆశ్రమ పాఠశాలలో కూడా వరద ప్రవాహం చేరుకుంది. ఊరట్టం గ్రామ ప్రజలకు గత రెండు రోజుల నుండి ఆశ్రమ పాఠశాలలోనే పునరావాసం కల్పిస్తూ భోజన వసతి కల్పించారు. సోమవారం ఏటూర్ నాగారం ఐటిడిఏ పిఓ అంకిత్ ఊరట్టం ఆశ్రమ పాఠశాలను, గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. గ్రామంలో విద్యార్థుల మంచి చెడులు, ఆరోగ్య పరిస్థితులు వరద ముంపు గురైన విషయాలు, గ్రామస్తులకు భోజనాలు ఏ విధంగా అందిస్తున్నారు అనేక విషయాలను ప్రధానోపాధ్యాయులు ఈసం రమేష్ తో చర్చించారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని ఏది కావాలన్నా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విద్యార్థుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ స్వరూప, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదల వల్ల దెబ్బతిన్న ప్రాజెక్టు నగర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఐటీడీఏ ఎటునాగారం పిఓ అంకిత్ సోమవారం పరిశీలించారు. పాఠశాలలోని గ్రౌండ్ ఫ్లోర్ వసతి గహాలు, తరగతి గదులు, టాయిలెట్ బ్లాకులు డైనింగ్ హాల్ కిచెన్ స్టోర్ రూమ్, ఆఫీస్ రూమ్ తదితర గదులను, జరిగిన నష్టాన్ని పరిశీలించారు. దెబ్బతిన్న పనులన్నింటికీ వెంటనే అంచనాలు సిద్ధం చేసి పాఠశాల నిర్వహణకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతిని ఆదేశించారు. వరద సమయంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు, వరద సమయంలో విద్యార్థులకు భోజన ఏర్పాట్లు తదితర అంశాలపై హెడ్ మాస్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతు పనులకు హాజరయ్యేందుకు గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్‌తో సమన్వయం చేసుకోవాలని హెడ్‌మాస్టర్‌ను ఆదేశించారు. పాఠశాల ఆవరణలను శుభ్రం చేయడం ప్రారంభించాలని ఆదేశించారు. వరదల కారణంగా పునరావాసం పొందిన గ్రామస్థులకు ఆహారాన్ని వండిపెట్టడాన్ని పరిశీలించారు, స్థానిక సర్పంచ్‌తో సంభాషించి విద్యుత్ లభ్యత, తాగునీటి సౌకర్యాలు, గ్రామంలో పర్యటించిన వైద్య బందం మొదలైన వాటిపై ఆరా తీశారు.

కళ్ల కలకతో జాగ్రత్త : డాక్టర్ నిఖిల్

నవతెలంగాణ-మంగపేట

కళ్ల కలకతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్రాహ్మనపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యులు కారం నిఖిల్ అన్నారు. సోమవారం ఆసుపత్రి పరిధిలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కళ్ల కలకతో బాధిపడుతున్న వ్యాధి గ్రస్తులకు వైద్యం అందించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల్లో బాగంగా పెరుగుతున్న కాన్జెంటివైటీస్ (కళ్ల కలక వ్యాధి) అకినేపల్లి మల్లారం గ్రామంలో వ్యాప్తి చెందిందని ఈ వ్యాధి ఒకరి నుండి ఇంకొకరి సోకుతుందన్నారు. కళ్ల కలక వల్ల ఎలాంటి ప్రమాదంలేదని జాగ్రత్త అవసరమన్నారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ ఎపిడమిక్ టీం వైద్యాధికారి డాక్టర్ అనీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి : మండల ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-మంగపేట

మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో పేరుకుపోయిన పారిశుద్యంపై గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దష్టి పెట్టాలని మండల ప్రత్యేక అధికారి తుల రవి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి శ్రీదర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వారం రోజుల పాటు మండలంలో భారీగా కురిసిన వర్షాలకు 25 గ్రామపంచాయతీలలో అనేక సమస్యలు వచ్చామని వాటన్నిటినీ గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఉమ్మడిగా పని చేయడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో పారిశుద్యం పేరుకపోయనందున వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున పారిశుద్యం పరిష్కరానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారుల ఆదేశాలున్నందున తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసుకుని గ్రామాల్లో శానిటేషన్, హరితహారం, పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీఓ పి.శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సూచించారు. సోమవారం భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ ఆదేశం మేరకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... పూర్వకాలంలో దొంగలు ఇంట్లో చొరబడి దొంగతనాలకు పాల్పడేదని ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ అన్ని రకాల సేవల కలిగి ఉండడం వల్ల ఓటిపి చెప్పడం వల్ల సైబర్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రజలు యువకులు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఓటిపి ట్రాఫిక్ నియమాలు 100 డైల్ సీసీ కెమెరాలు ప్రాముఖ్యత వివరించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ మహేష్, శ్రీనివాస్, ప్రకాష్ వెంకటేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికలు, పర్యవేక్షణ లేకనే వరదలతో నష్టం

నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.లక్ష ఇవ్వాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు





నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ ప్రణాళికలు, ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ లేకనే విపత్తులో భాగంగా చెరువులు, కుంటలకు గండ్లుపడి మోరంచపల్లి గ్రామంలో వరదలకు ప్రాణనష్టం,ఆస్తి నష్టం సంభవించి ప్రజలు రోడ్డున పడ్డారని మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని వల్లెంకుంట, కుంభంపల్లి గ్రామాల్లో వరదల్లో కొట్టుకు పోయిన మానేరు పరివాహక ప్రాంతాల్లో ఇసుక మేటలు పెట్టిన పొలాలను బాధిత రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పొలాల్లో ఇంత పెద్ద ఎత్తున మేటలు వేయడానికి ఇసుక మాఫియే కారణ మన్నారు. ప్రభుత్వం ఇసుక మాఫియాను ప్రోత్సహించడం సిగ్గు చేటన్నారు. ఇసుక వ్యాపారులు మానేరు ఒడ్డున పెద్ద ఎత్తున కుప్పలు తెప్పలుగా నిల్వలు చేయడంతో భారీ వరదలకు పొలాల్లో 5 నుండి 10 ఫీట్ల మేర మేటలు వేసినట్లు తెలిపారు. ఒక్కో ఎకరానికి ఇసుక దిబ్బలు తొలిగించాలంటే రూ.50 నుంచి రూ.75 వరకు ఖర్చు అవుతుందని ఇందుకు ప్రభుత్వం ఇసుక దిబ్బలు తొలగించేందుకు రూ .లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరదల్లో కొట్టుకుపోయిన ట్రాన్ఫ్సార్మర్లు, మోటార్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ హయాంలో చెరువులు, కుంటలు. ప్రాజెక్టులపై ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడమే కాకుండా సంబంధించిన ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ చేయడంతో విపత్తుతో ఎలాంటి ప్రమాద సంఘటనలు జరగలేదన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రణాళిక, అధికారుల పర్యవేక్షణ, మానవ తప్పిదంతోనే మోరంచపల్లి లాంటి విషాదకరమైన సంఘటనలు జరిగినట్లు తెలిపారు. మోరంచపల్లె విషాదానికి ముఖ్య కారణం 69 కుంటలు తెగి మోరంచ వాగులోకి వరద రావడం అన్నారు. ప్రభుత్వం చెక్ డ్యామ్ ల నిర్మాణాల విషయంలో గుత్తేదారుల జేబులు నింపేందుకు, కమీషన్లకు కక్కుర్తి పడిందే తప్ప శాస్త్రీయ బద్ధంగా నిర్మించకపోవడమేనిన అన్నారు. చెక్ డ్యామ్ సమీపంలో కరకట్టలు నిర్మించక పోవడంతో వేలాది ఎకరాల్లో ఇసుక మేటలు పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు శాస్త్రీయ బద్ధంగా జరిగాయా ? లేదాని తేల్చడానికి నిపుణులతో ఒక కమిటీని వేసి నిర్ధారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో గంగారం, విలాసాగర్, దామరకుంట, వల్లెంకుంట, మల్లారం, తాడిచర్ల ఖమ్మంపల్లి. చిన్న ఓదాల తదతర గ్రామాలకు ఇప్పటికైన ముప్పు ఉందని కరకట్టలు నిర్మించాలని గత నాలుగైదేళ్లుగా చెపుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు, ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశీ వర్ధన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజా బాబు, డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్ రెడ్డి, ఎంపిటిసి ఏనుగు నాగరాని, సర్పంచ్ రమేష్,మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాజమ్మ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కాటారం : కాటారం మండలంలోని దామరకుంట, లక్ష్మీపుర్, గంగపురి, గుండ్రాత్ పల్లి గ్రామంలోని మానేరు వాగు వల్ల ఇసుక మైటలు వేసిన పొలాలను ఏఐసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుదిల్ల శ్రీధర్ బాబు పరిశీలించారు. అధిక వర్షాల వల్ల అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్ వల్ల నీట మునిగిన పంట పొలాలను స్వయంగా తిరిగి రైతుల నుండి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షం బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఇసుక మేటలు వేసిన పొలాలలో సర్వే చేయాలని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్దించాలని సూచించారు. అన్నారం బ్యాక్ వాటర్ వల్ల ప్రతి సంవత్సరం రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారని నష్టపోయిన రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వంశి వర్ధన్, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, వైస్ ఎంపీపీ తిరుమల తిరుపతి రెడ్డి, సర్పంచ్ బాసాని రఘువీర్, మాజీ ఎంపిటిసి శంకర్ గౌడ్, రామగుండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, గోనె మధుకర్, కోడి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు బాధితులకు గండ్ర సత్తన్న అండ

చిట్యాల : మన తోటి ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు రాజకీయాలకు అతీతంగా వరదలతో నష్టపోయిన భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు సహాయ సహకారం అందించాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో వరద ఉధతితో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం బస్తాతో, దుప్పట్లను అందజేశారు. అనంతరం జీఎస్సార్ మాట్లాడుతూ వరదలతో నష్టపోయిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. వరదలతో సర్వం కోల్పోయిన గ్రామ ప్రజలకు సింగరేణి, జెన్కో సేవ్ నిధులు, విపత్తు నిధులతో అభివద్ధి చేయాలని ప్రభుత్వానికి జీఎస్సార్ విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులకు తక్షణ సాయం కింద వెంటనే ఒక్కో కుటుంబానికి రూ.50వేలు, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరదలతో దెబ్బతిన్న పంట పొలాల రైతులకు ఒక్కో ఎకరానికి రూ.2లక్షల సాయం ప్రకటించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ గూట్ల తిరుపతి చిట్యాల ఎంపీటీసీ దబ్బెట అనిల్, ముఖ్య నాయకులు మూల శంకర్ గౌడ్, యం.డి రుక్నోద్దీన్, నల్ల రాజిరెడ్డి, సదయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్

నవతెలంగాణ -తాడ్వాయి

గతంలో విస్తీర్ణంగా కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టకపోయి నిస్సహాయులైన మేడారం, నార్లాపూర్, వెంగళాపూర్, కాల్వపెల్లి, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు గ్రామాల్లోని వరద బాధిత కుటుంబాలకు ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, ఎస్సై ఓంకార్ యాదవ్ ల చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు మొత్తం 200 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధిత కుటుంబాలను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి వారి సహజ సహకారంతో అందరినీ ఆదుకుంటామన్నారు. త్వరలోనే ఇల్లు కూలి, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలు కూడా ఆదుకుంటామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత ఉధృతంగా వరదలు వచ్చి నష్టపరచడం దురదష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకయ్య, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, సర్పంచులు గొంది శ్రీధర్ చిడం బాబురావు, ములుగు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు కార్యదర్శుల సహాయం

నవతెలంగాణ-మల్హర్‌రావు

జిల్లాలోని మొరంచపల్లి వరద బాధితులకు తక్షణ సహాయార్థం భూపాలపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున రూ.లక్ష చెక్కును సోమవారం జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రాకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహాయక చర్యల్లో పాల్గొంటూనే, ఆర్థిక చేయూత ఇవ్వడంలో కూడా పంచాయతీ కార్యదర్శులు ముందు వున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ విజయ లక్ష్మి,జిల్లా పంచాయతీ అధికారి ఆశలత,జిల్లా పంచాయతీ కార్యదర్శిల జిల్లా అధ్యక్షుడు బాలవేని రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఇందారపు రాములు, పెంచల లింగయ్య కర్ణాకంటి నరేష్, బిరెల్లి కరుణాకర్, రాజు ,శ్రీకాంత్, నవీన్, వినోద్,సాయి చరణ్ ,దేవేందర్ ,శరత్,హేమంత్, నరేష్ ,స్వామి, సజన్,రాజు పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచ పల్లి వరద బాధితులకు సోమవారం సింగరేణి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి డిస్ట్రిక్ట్ భూపాలపల్లి రోవర్స్ వారి ఆధ్వర్యంలో 4 క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం డిజిఎం (పర్సనల్), జి. రాజు, బి. శ్యామ్ ప్రసాద్, కె. క్రాంతి కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి. సంజీవరావు, రోవర్ స్కౌట్ లీడర్ వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సిఐ వేణు చందర్

నవతెలంగాణ-చిట్యాల

ప్రమాదంలో కింద పడిపోయిన వ్యక్తిని కాపాడి ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యాన్ని అందించి చిట్యాల సీఐ వేణు చందర్ మానవత్వం చాటుకున్నారు. సోమవారం చిట్యాల మండల కేంద్రం నుండి కార్యనిర్వహణలో భాగంగా భూపాలపల్లి కోర్టుకు వెళుతున్న క్రమంలో భూపాలపల్లి శివారు రిలయన్స్ మార్ట్ దగ్గరలో సిఐ వాహనం ముందు ద్విచక్ర వాహనం పై నుండి వెళ్లే ఒక వ్యక్తికి కుక్క అడ్డు రావడం వలన కిందికి పడిపోయాడు. అతడికి తీవ్ర గాయాలు కాగా గమనించిన సిఐ స్థానిక ప్రజలు, తన గన్మెన్ అశోక్ సహాయంతో ఆ వ్యక్తిని ఆటోలో ఆసుపత్రికి పంపించడమే కాకుండా మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. కాగా సీఐని పలువురు ప్రశంసించారు.

మానవత్వం చాటుకున్న సెన్సేషనల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఊరట్టంలో వరద బాధితులకు సెన్సేషనల్ గ్రూప్ ఆఫ్ కంపనీ ఎండి తాళ్లూరి సతీష్ కుమార్ అదేశాలతో సోమవారం నిత్యవసర సరుకులను బిఎం రాజేందర్, నవీన్ అందజేసి మానవత్వం చాటుకున్నారు. గత ఐదు రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితులను పరామర్శించి 25 కేజీల బియ్యం, పది రకాల నిత్యవసర సరుకులను 150 మంది బాధితులక అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనివిని ఎరుగని ఈ విధంగా వరదలు రావడం బాధాకరమన్నారు. అనంతరం వారి బాధలను అడిగి తెలుసుకుని చలించిపోయారు. ఈ కార్యక్రమంలో మార్కెటింట్ ఉద్యోగులు రాజు, రాజేష్ మహేందర్, రాజకుమార్ రాజేష్, సురేష్, రవి, రాజు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలి : డీఈఓ రామ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాంకుమార్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన 31 పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహాయక ఉపాధ్యాయులతో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ రామ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర స్వరూపాన్ని తెలియజేసేందుకు కేంద్రం శాలసిద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ బడుల్లోని వివరాలు, విద్యా ప్రమాణాలు, ఇతర సమస్యలు మొత్తంగా ఒక్కోదాని స్వరూపం తెలిసేలా చర్యలు చేపడుతున్నారని, ఇందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శాలసిద్ధి వెబ్సైట్ లో పాఠశాలల సమగ్ర స్వరూపానికి సంబంధించిన వివరాలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యూడైస్ కోడ్ ఆధారంగా నమోదు చేయాలని, వాటి ఆధారంగా రాష్ట్రస్థాయిలో పాఠశాలలకు ర్యాంకులను కేంద్రం ప్రకటించనుందన్నారు. ఎఎంఓ కాయిత లక్ష్మణ్ మాట్లాడుతూ 46 ఉప అంశాలు 7 విభాగాలకు సంబంధించిన పూర్తి వివరాలను తగిన సాక్ష్యాలతో ఆగస్టు 31వ తేదీ లోపు పొందు పర్చాలని బడుల్లో వనరుల వినియోగం బౌధనాభ్యసన మదింపు, విద్యార్థుల ప్రగతి, వారి సాధన, పాఠశాల నాయకత్వం, సమ్మిళిత విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, గ్రంథాలయం వంటి పలు అంశాల వివరాలను నమోదు చేయాలన్నారు. దీని ఆధారంగానే కేంద్రం, కేంద్ర మానవ వనరుల అభివద్ధి మంత్రిత్వ శాఖ బడుల్లో వసతుల కల్పన, నిధుల మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వనుంది అన్నారు. జిల్లాలో విద్యార్థులు ఎక్కువగా ఉన్న 31 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు కింద విద్యాశాఖ ఎంపిక చేసిందన్నారు. ఇందులో 15 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, 11 ఉన్నత పాఠశాలలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు ఏ కిషన్ రావు, డి. రాజగోపాల్, డి. కర్ణాకర్, రిసోర్స్ పర్సన్లు రామకష్ణ, కె. కిరణ్ కుమార్, 31 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సహాయక ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వలస అధివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

నవతెలంగాణ-వెంకటాపురం

వలస అధివాసీలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కోరసా నరసింహమూర్తి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ అంటి నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కోరసా నరసింహమూర్తి మాట్లాడుతూ.25 సంవత్సరాల క్రితం ఛాతిస్గఢ్ నుంచి వలసలు వచ్చిన ఆదివాసీల కు కుల దవీకరణ పత్రాలు ఇవ్వక పోవడం విడ్డురం ఉందన్నారు.ఆదివాసీల ఓట్లు మాత్రం ప్రభుత్వా లకు కావాలి కానీ వారి పాట్లు పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు. ఎస్టీ కుల దవీకరణ పత్రాలు లేక పోవడంతో ఆదివాసీ పిల్లలకు విద్య అందకుండా పోతుందన్నారు. ఉద్యోగాలు రిజర్వేషన్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలోమహేష్, కోరం రమేష్, భీమయ్య, దిలీప్ తదితరులు ఉన్నారు.


ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఐకేపీ వీఓల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల సమాఖ్య వీఓఏలు సోమవారం భూపాలపల్లి జిల్లా అక్కల ప్రమిల ఆధ్వర్యంలో సెర్ప్ సిఈఓ పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విఓఏ లు మాట్లాడారు అనేక సంవత్సరాలుగా తమకు తక్కువ వేతనాలు ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం వద్దని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సాధారణ బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల వేతనాలు వ్యక్తిగత ఖాతాల్లో వేయాలని, సెర్ప్ నుంచి గుర్తించి కార్డులు,అర్హులైన వారిని సీసీలుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల విఓఏ లు పాల్గొన్నారు.

సమాచారం మాకు-బహుమతి మీకు : ఎస్ఐ సురేష్

నవతెలంగాణ- ములుగు



కన్నాయిగూడెం మండలలోని వివిధ గ్రామాల్లోకి మావోయిస్టు నక్సలైట్లు రాకుండా చూడాలని, ఒకవేల వస్తే ఆశ్రయం కల్పించవద్దని, పోలీస్ లకు సమాచారం అందించాలని కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్, ఆధ్వర్యంలో సోమవారం పదిమంది మావోయిస్టు నక్సలైట్ దళనేతల ఫొటోలతో, పోలీస్ ఉన్న తాధికారుల ఫోన్ నంబర్లతో కూడిన పోస్టర్లను గ్రామాల్లో అంటించారు. ఛత్తీస్గడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గ్రామాలు ఉండడంతో మావోయిస్టు లు సంచరిస్తున్నారనే సమాచారంతో మావోయిస్టు నక్సలైట్‌ల ఫొటోలను ముద్రించి, గ్రామాల్లోని గోడలకు అంటించారు. ఈ సందర్భంగా కన్నా యిగూడెం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ మావోయిస్టు నక్సలైట్‌ల 28, జులై,నుండి 03,ఆగస్టు వరకు జరిగే మావోయిస్టు నక్సలైట్ వారోత్సవాలు పురస్కరించుకొని అసంఘటిత కార్యక్రమాలకు పాల్ప డకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మావోయిస్టు నక్సల్స్ గ్రామాల్లోకి వచ్చినా అడవుల్లో తిరిగినా తమకు సమాచారం అందిస్తే నగదు బహుమతి అందిస్తామని, మాకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ సురేష్ అన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో ఎప్పుడు ఎమి జరు గుతుందో అని ప్రజలు బిక్కు బిక్కు మంటు కాలం గడుపుతున్నారు. దీంతో నిత్యం కన్నాయిగూడెం నుంచి ఏటూరునాగారం ప్రధాన రహదారి పై వచ్చిపోయే వాహనల తనిఖీలు నిర్వహిస్తూ అను మానితుల వివరాలు అడిగి ఆరాధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వేణు, సీఆర్పిఎఫ్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

పనులను జక్కు రాకేష్ పర్యవేక్షణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ కృషితో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తుండగా పనులను సోమవారం రాష్ట్ర యువ నాయకులు జక్కు రాకేష్ పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని, 15 రోజులలో ప్రారంభించబోయే డయాలసిస్ సెంటర్ లో కాటారం, మలహార్, మహ ముత్తారం, మహదేవ పూర్, పలిమేల మండలాల్లో డయాలసిస్ సమస్య ఉన్న వారు సురేష్ 9121664309లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన ఆవుల తొలగింపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో మృతి చెందిన రెండు ఆవులను రోడ్డుపై నుండి సోమవారం తొలగించారు. జాతీయ రహదారి కావడంతో భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, రోడ్డు ప్రమాదాలు జరిగి తరుచుగా పశువులు మరణిస్తున్నాయని, రోడ్డుపైకి పశువులు రాకుండా రైతులు జాగ్రత్త పడాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.

భూ ఆక్రమణదారులపై ఫిర్యాదు

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామపంచాయతీలోని పోతులవాయి శివారులో భూ అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశారు. గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్న మమ్మల్ని బెదిరిస్తున్నారని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి వేళ తమ పొలంలో అక్రమంగా ప్రవేశించి హద్దులు చెరిపిన వ్యక్తులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు సిద్దం మొండయ్య, సాయి కుమార్ ఎస్పీని కోరారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

తాడిచెర్ల కళాశాల ప్రిన్స్ పాల్ దేవరాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు

విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్ దేవరాజు అన్నారు. సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థులను నూతన పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ మాట్లాడారు విద్యార్థులు ఆటపాటలతోపాటు చదువుపై శ్రద్ధ వహించి జిల్లాలో కళాశాలను ప్రథమ స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకుర్తి రవి మరణం బాధాకరం.

ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావు పేట గ్రామానికి చెందిన పాలకుర్తి రవీందర్ గౌడ్ గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతిచెందగా ఆ మృతదేహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వరంగల్ రూరల్ జడ్పీ చైర్పర్సన్, బీఆర్ఎస జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరామర్శించారు. పార్టీలో ఎంతో కీలకమైన పాత్ర పోషించే రవి మరణం చాలా బాధాకరం అన్నారు

ఆర్టీసీ బస్సు నడపాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ సునీత సురేందర్ ఉపసర్పంచ్ సుజాతరాకేష్, గ్రామస్తులు శ్యాంసుందర్ గట్టయ్య, దుర్గయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు సింగరేణి ఉద్యోగులు పదవీ విరమణ

నవతెలంగాణ-కోల్ బెల్ట్



సింగరేణి సంస్థలో సుదీర్ఘంగా పనిచేసి సోమవారం పదవి విరమణ పొందిన ఇద్దరు ఉద్యోగులను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, సెక్రటేరియల్ స్టాఫ్ ఘనంగా సన్మానించారు. కేటీకే ఓసి-3 లో ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ సూపర్వైజర్ పనిచేసిన గాజుల సుధాకర్ ని టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ రామచందర్, సెంట్రల్ కమిటీ నాయకులు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది. బ్రాంచ్ నాయకులు జగత్ రావు, శంకర్, రవీందర్, శ్రీనివాస్, పాషా, రాజ్ నాయక్, జితేందర్, సంపత్, నరేష్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేటీకే 1 గనిలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా జి. ప్రసాదరావు 61 సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవి విరమణ పొందిన సందర్భంగా భూపాలపల్లి ఏరియా సెక్రటేరియల్ స్టాఫ్, సిక్కా (సింగరేణి క్లరికల్ అసోసియేషన్) నాయకత్వం ఘనంగా సన్మానం చేశారు. సెక్రటేరియల్ స్టాఫ్ గౌరవ అధ్యక్షులు కె. రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీ బోగ రమేష్, అధ్యక్షులు చిప్పకుర్తి రమేష్,కోశాధికారి ఆకుల శ్రీనివాస్, సిక్కా నాయకులు గంగినేని సతీష్, సోప్పరి రాంచందర్, సిక్కా కేంద్ర కార్యదర్శి దసరాపు సంజీవరావు పాల్గొన్నారు.

సూరారంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం సూరారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రోగలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కన్నాహెల్త్ సూపర్వైజర్ మసుకలిహెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం శైలజ, ఆశవర్కర్లు శ్రీదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం బొమ్మపూర్ రాపల్లికోట గ్రామాలలో సోమవారం పశు వైద్యాధికారి మల్లేష్ ఆధ్వర్యంలో 150 ఆవులకు130 గేదెలకు, గాలికొంటు నివారణ టీకాలు వేశారు. ఈర్యక్రమంలో జూనియర్ డాక్టర్ సరళ, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల పునరుద్ధరణకు రూ.61 కోట్ల నిధులు మంజూరు : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

పరకాల నియోజకవర్గంలో రోడ్ల పునరుద్ధరణకు రూ.61 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రూ.32 కోట్లతో చెన్నారావుపేట నుండి గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ వరకు పల్లారుగూడ మీదుగా, రూ.29 కోట్లతో దామెర మండలంలోని లాదెల్ల గ్రామం నుండి పరకాల వరకు డబుల్ రోడ్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ రహదారుల పునరుద్ధరణలో గ్రామాల పరిధిలో సిసి రోడ్లు,సైడ్ కాల్వల నిర్మాణం కూడ నిర్మాణం చేయనున్నట్లు వారు తెలిపారు. సీఎం కేసీఆర్‌ని అడగగానే రూ.61 కోట్లతో నియోజకవర్గంలో ప్రధానమైన రహదారుల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల, సీఎం కేసీఆర్ సహకారంతో మరిన్ని రహదారుల పునరుద్ధరణకు కృషిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆరూరి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన అక్కల సాంబయ్య వడ్లకొండకు చెందిన అమడగాని పాపయ్య, నారాయణపురంకు చెందిన వార్డుసభ్యులు కందికట్ల యాకయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించి ఆర్థికసహాయం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



ఆర్ట్స్ కళాశాలలో రెండో విడత ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-సుబేదారి



రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలలో కన్వీనర్ కోట కింద రెండోవిడత సీట్ల కేటాయింపు కోసం సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండవ విడత ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ ప్రారంభమైంది. ఈ కౌన్సిలింగ్ ఆగస్టు 2 వరకు కొనసాగుతుందని ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్నఐలయ్య తెలిపారు. రెండో విడత కౌన్సిలింగ్ ప్రారంభించి వెరిఫికేషన్ సర్టిఫికెట్ అందజేసిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కౌన్సిలింగ్ హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగినచర్యలు తీసుకుంటున్నామని విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంట తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ అధికారులు డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ రెహమాన్, డాక్టర్ సుధీర్, డాక్టర్ నహీదా తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని కొండాపురం, లెంకాలపల్లి గ్రామాల్లో సోమవారం పీహెచ్‌సీ వైద్యాధికారి ఆచార్య ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించి గ్రామాల్లోని ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. జ్వర బాధితుల రక్తనమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. అనంతరం వైద్యాధికారి ఆచార్య మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి చుట్టూ పరిసరాలలో నీటిని నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయపాల్‌రెడ్డి, శతి,హెల్త్‌అసిస్టెంట్ సాంబమూర్తి, ఏఎన్ఎం జయమ్మ, అన్నమ్మ, ఆశ వర్కర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌పై కేంద్రం బృందం పర్యటన

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బందం పర్యటించింది. స్వచ్ఛ భారత్ మిషన్ టీంసభ్యులు వేణు, వినిత సోమవారం శాయంపేట గ్రామంలోని డంపింగ్‌యార్డ్, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో పరిశుభ్రతను పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా లేని చోట అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తుందని, గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం సక్రమంగా అమలు చేస్తున్నారా అని బంద సభ్యులు తనిఖీ చేశారు. తనిఖీ నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రవి, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఎంపీవో రంజిత్‌కుమార్, ఏపీఓ కీర్తిఅనిత, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సదయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-ఖానాపురం



బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీదళంలో చేరుతున్నారని ఓడిసిఎం ఎస్ చైర్మన్ రామస్వామినాయక్ అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో గులాబీ జెండాకప్పుకొని బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కొత్తూరు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న 11 కుటుంబాలు తోట భిక్షపతి, ముద్దునూరు ప్రభాకర్, పల్నాటి స్వామి, బక్కి శ్రవణ్ కుమార్,నాంపల్లి రాజు,గుగులోతు తారచంద్, నూనవత్ బాలు,అజ్మీర సార్య, జాటోతు వీర్య, జాటోతు కోబల్ తదితరులు సోమవారం కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్,ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్యలు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుస రమ అశోక్, సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్, ఉపసర్పంచ్ వీరపాకస్వామి, మాజీ సర్పంచ్‌లు జెరిపోతుల వెంకటేశ్వర్లు, పోతురాజు కట్టయ్య, జాటోతు రమేష్, జాటోతు సధర్ లాల్,మద్దూరి బాబు, జాటోతు బాలునాయక్, రాజు కుమార్, శీలం భిక్షపతి, పోతురాజు కుమారస్వా మి, కోరె రాము, యూత్ అధ్యక్షుడు కసుబాధ అనిల్, ఎమ్మ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బంధనపల్లి దుర్గమ్మ గుడిలో చోరీ

నవతెలంగాణ-రాయపర్తి

గిరి పుత్రులు భక్తిశ్రద్ధలతో పూజించే దుర్గమ్మ ఆలయంలో దొంగలు హుండీని ఎత్తుకెళ్లిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన కథనం మేరకు మండలంలోని బంధనపల్లి గ్రామ శివారు దుర్గమ్మ ఆలయాన్ని 2021లో తండా వాసులు ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్నారు అని తెలిపారు. ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో ఉత్సవాలను నిర్వహించుకున్నట్లు వివరించారు. ఆరాధ్య దైవంగా కొలుచుకునే ఆలయంలో గుర్తు తెలియని దుండగులు గుడి గేటుకు ఉన్న తాళాని పగలకొట్టి ఆలయంలోకి ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లారన్నారు. హుండీని ఆలయంలో తెరవకుండా గుడి సమీపంలోని వ్యవసాయ పొలంలోకి తీసుకువెళ్లిన తరువాత పగలకొట్టి అందులోని నగదును దొంగిలించి హుండీని అక్కడే పడేసి వెళ్లిపోయారన్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.హుండీలోని కానుకలను రెండు సంవత్సరాల నుండి లెక్కించలేదని అందులో సుమారు ఒక లక్ష రూపాయల పైనే నగదు ఉండొచ్చని స్థానికులు అంచనా వేస్తున్నారన్నారు.

మాదిగ భవన్‌కు స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్ కన్నా ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ప్రశాంత్ నగర్ లోనీ టిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మాదిగ భవన్ స్థలం, నిర్మాణ కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే స్పందించి జిల్లా కలెక్టర్ తహశీల్దార్‌తో మాట్లాడి స్థలాన్ని కేటాయిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి, రాష్ట్ర నాయకులు దేవరకొండ సదానందం, బచ్చు మొగిలి, సిలువేరు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు జన్ను సంజీవ్, జిల్లా కార్యదర్శి పోగుల రాకేష్, కాజిపేట్ మండల అధ్యక్షులు కొడవటి తిరుపతి, హనంకొండ మండల అధ్యక్షులు మంద రాజశేఖర్, వనపర్తి వెంకన్న, గిన్నారపు అనిల్ కుమార్, బండపల్లి రమేష్, మటే కార్తీక్, బొక్క వినయ్, కందుకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు తగవు

మాజీ ఎంపీ బోయినపల్లి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ

కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి వి అజ్ఞానపు మాటలని ప్రజలు వరదల్లో విలవిలాడుతుంటే ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు మాట్లాడడం తగదని మాజీ ఎంపీ ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆకాలవర్షాల కారణంగా గతవారం రోజులుగా హన్మకొండ నగరంలోని పలు ప్రాంతాలు వరద ముంపుకి గురై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై ఏటువంటి నష్టం జరగకుండా సహాయక చర్యలు చేపట్టి పునరావాస కేంద్రాల్లోకి ముంపుప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారన్నారు. ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా జి ల్లా అధికార యంత్రాంగం మొత్తం కలెక్టర్,పోలీస్ కమిషనర్,మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, పోలీస్, ఫైర్‌డిపార్ట్‌మెంట్, మున్సిపల్ సిబ్బంది ఆహర్నిషలు కృషి చేశారని వివరించారు. గత ఏడాది వర్షకాలంలో వరద బాధితులను పరామర్శించడానికి వ చ్చిన మంత్రి కేటీఆర్ తక్షణసహాయం కింద రూ.25 కోట్లు, ముంపు ప్రాంతాల్లో డ్రైన్ నిర్మాణం కొరకు రూ.100 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. ఆ పనులు చివరి దశలో ఉన్నాయి అని త్వరలో పనులు పూర్తి అవుతాయి అని తెలిపారు.భారీ వర్షాలు వరదలు వచ్చి ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు మనో ధైర్యం ఇచ్చి అండగా నిలవాల్సిన బాధ్యతగల నాయకుడిగా ఉండాల్సింది పోయి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సిగ్గుచేటన్నారు.ఆపత్కాలంలో ప్రజలకు అండగా ఉండండి కానీ రాజకీయం చేయకండి అని హితవుపలికారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వరద బాధితులకు అండగా ఉంటారని ఆశించామని కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా కాకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలోనే వచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ రోడ్స్ నిధులు సకాలంలో విడుదల చేస్తే పనులు పూర్తయ్యేవని వరదల ప్రభావం ఇంతగా ఉండేది కాదని వరద బాధితుల కోసం ఏం చేస్తారో కిషన్ రెడ్డి స్పష్టత ఇస్తే బాగుండేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీనిధుల కింద రూ.196 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వ వాట కింద రూ.213 కోట్లు కేటాయించామని తెలిపారు. కేంద్రం తనవాటలో పెండింగ్ నిధులు విడుదల చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. కేంద్రం నిధులు విడుదల చేస్తే రాష్ట్ర తనవాట నిధుల విడుదలకి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ్యులు అరురీ రమేష్ , రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నగుర్ల వెంకటేశ్వర్లు ,కూడా చైర్మన్ సుందర్ రాజ్ , మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి , లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

జనరల్ బాడీ సమావేశంలో విస్మరించిన ప్రోటోకాల్
ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యం
గైర్హాజరైన ఆర్‌అండ్‌బీ, రక్షణ, ఎక్సైజ్‌శాఖ అధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కేతపాక సునితరాజు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం సోమవారం మొక్కుబడిగా సాగింది. ప్రజా సమస్యలపై ఎకరువు పెట్టాల్సిన ప్రజాప్రతినిధులు అధికారులు సమీక్షపై పట్టింపులేనితనంగా వ్యవహరించడం కొంత అసహనానికి గురిచేసింది. అధికారులు, ప్రజాప్రతినిధులు కేవలం మొక్కుబడిగా హాజరయ్యారే తప్పా విధుల పట్ల బాధ్యాయుతంగా పనిచేసి ప్రజలకు సేవ చేస్తున్నట్లుగా అనిపించడం లేదన్న అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఆద్యంతం ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయిలో అధికారులు ఏవిధంగా పనిచేస్తున్నారు. వాటి పర్యవేక్షణ బాధ్యతలపై ప్రజాప్రతినిధుల స్పందనలో సమన్వయం లోపించినట్లుగానే కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్న భావనలు కనిపించాయి. సమీక్షా సమావేశంలో అధికారులు తమ నివేదికను వివరిస్తుంటే వాటిపై పట్టింపులేనితనంగా ఎవరికి వారు ముచ్చట్లు పెట్టుకుంటుండం పలువురిని విస్మయానికి గురిచేసింది. ఇటీవల కురిసిన భారీవర్షాలతో పంటనష్టపోయిన రైతులు, ఇండ్లు కూలి ఇబ్బందులు పడుతున్న బాధితులు, రోడ్లు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, వ్యాపారులు, చేసిన పనులకు బిల్లుల రాక నానాతంటాలు పడుతున్న కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సరియైన నివేదికలు రూపొందించకపోవడంపై సభలో చర్చనీయాంశమైంది. అంతేకాకుండా మండల సర్వ సభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ ఒక సాధారణ ఎంపీటీసీ సభ్యుడు మాత్రమేనని, అలాగే మార్కెట్ డైరెక్టర్‌లకు సభవేదికపై కూర్చునే అధికారం ప్రోటోకాల్‌లో లేనప్పటికి వారికి గౌరవ స్థానం కల్పించడం వెనక పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఏ మండల సర్వసభ్యసమావేశంలో జడ్పీటీసీ, ఎంపీపీతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మంత్రులకు మాత్రమే సభ వేదికపై కూర్చునే ప్రోటోకాల్ ఉంటుందని పలువురు ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మండల సర్వసభ్య సమావేశ నిర్వాహకులు ఆలోచన చేసి ఇలాంటివి తిరిగి పునరావృతం కాకుండా చూడాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



ఇదిలా ఉండగా ప్రస్తుతం ఆయా గ్రామాల్లో ఆర్‌అండ్‌బీ రోడ్లు, ఎక్సైజ్, పోలీసుశాఖల పనితీరుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలసమస్యలకు పరిష్కార మార్గాలపై స్పందించాల్సిన ఆయా శాఖల అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాకపోవడంపై ఎంపీపీ స్పందించారు. మరో సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను కోరారు. సోమవారం ఎంపీడీఓ పర్యవేక్షణలో ఎంపీపీ కేతపాక సునితరాజు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అప్పని కుమారస్వామి, సూపరింటెండెంట్ సునిల్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురెందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు కొయ్యడ దీపిక, ఆకుల ఇంద్రయ్య, పల్లె విజయ, జట్టి మంజుల, బండారి రజిత, గౌరు సుమతి, సర్పంచ్‌లు మొంటె అరుణ్‌కుమార్, తగరం జెన్నయ్య, బోయినిఅయిలయ్య, జోరుక పూల తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఐఎంఎల్ ప్రజా పంథ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి

నవతెలంగాణ-వరంగల్

వరద బాధితులను ఆదుకునే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు రాజకీయ విమర్శలు చేసుకోవడం మాని తక్షణమే వరద బాధితులను ఆదుకునే చర్యలు చేపట్టాలని సీపీ ఐఎంఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అన్నారు.సోమవారం సీపీఐఎంఎల్ ప్రజా పంథా వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కే శ్రీవాత్సకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన అతిభారీవర్షాల వల్ల వేల కుటుంబాల ప్రజలు కట్టుబట్టలతో మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ విపత్తు సమయంలో బాధ్యత వహించి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇండ్లు పూర్తిగా కూలిపోయిన వారికి రూ. 5లక్షలు, పాక్షికంగా దెబ్బతిన్న వాటికి రూ. 2 లక్షల ఇవ్వాలని, పత్తి ,మొక్కజొన్న, వరి, మిర్చి నష్టపోయిన పంటలకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, పంట భూముల్లో ఇసుక మేట తీయడానికి లక్ష రూపాయల వరకు ఇవ్వాలని, వ్యవసాయం చేయడానికి విత్తనాలు, ఎరువులు, ఇంపుట్స్ ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని, వ్యసాయకూలిలకు రూ.50వేలువరద సహాయం అందించాలని, యుద్ధ ప్రాతిదికగా చెరువుల గండ్లు, తెగిన రోడ్డు మార్గం లను బాగు చేయాలని, వరద ప్రాంతాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా వరంగల్ డివిజన్ కార్యదర్శి బోట్ల రాకేష్, జిల్లా నాయకులు పసునూరి రాజు, కోడెం సారంగం, రమేష్, మైదం పాణి, బీ.నరసింహారావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి





నవతెలంగాణ-కాశిబుగ్గ

మణిపూర్ లో క్రైస్తవులపై, చర్చిలపై, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వరంగల్ క్రిస్టియన్స్ సొసైటీ చైర్మన్ సరిగోమ్ముల దీన్ దయాల్ అన్నారు. మణిపూర్‌లో క్రైస్తవులపై మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సోమవారం వరంగల్ క్రిస్టియన్స్ సొసైటీ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పుకు చెందిన 110 చర్చిల ప్రతినిధులు లేబర్‌కాలనీ మన్నా చర్చి నుండి వెంకట్రామా జంక్షన్, కాశిబుగ్గ, పోచమ్మ మైదాన్ మీదగా ఎంజీఎం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వరంగల్ క్రిస్టియన్స్ సొసైటీ చైర్మన్ దీన్ దయాల్ మాట్లాడుతూ క్రైస్తవ మతం ప్రేమ,సేవ, మంచి మార్గాలను బోధిస్తుందని, హింస మార్గాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. భారతదేశం లౌకికదేశమని హిందూ, ముస్లిం,క్రైస్తవులు ఎంతో ప్రేమగా ఆప్యాయంగా కలిసిమెలిసి ఉండే దేశంలో క్రైస్తవులపై దాడులు మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరగడం మానవజాతికే మచ్చా అన్నారు. ఇలాంటి సంఘటనలు చూసి భారతమాత సైతం కన్నీరు పెట్టుకుంటుందన్నారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

కాగా క్రిస్టియన్ల ర్యాలీకి పలువురు ముస్లింలు హిందువులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో వరంగల్ క్రిస్టియన్స్ సొసైటీ అధ్యక్షుడు గంధం అరుణ్ జేమ్స్, గౌరవ అధ్యక్షులు పుల్లా జగ్జీవన్ బాబ్జి, కొల్లూరి రాజ్ కుమార్, వైస్ చైర్మన్ ఎంఎస్ రాజు, కార్యదర్శి సాల్మన్ రాజు, కోశాధికారి గాబ్రియల్, ఉపాధ్యక్షులు ఏలియా, వినోద్, కొమ్ము రాజు, సీతయ్య, ప్రతినిధులు మహేందర్ పాల్, గంధం అరుణ్, గుండేటి శ్యామ్, వస్కుల వినయ్, శ్రీనివాస పాల్, కరుణ్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

శాంతి ర్యాలీకి కాంగ్రెస్ సంఘీభావం

మణిపూర్‌లో క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సోమవారం మన్నా చర్చి నుండి ఎంజీఎం వరకు వరంగల్ క్రిస్టియన్స్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతి ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యదర్శి మహ్మద్ ఆయుబ్ మాట్లాడుతూ మణిపూర్‌లో జాతి వివక్షతో క్రిస్టియన్ లపై, చర్చిలపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. అదేవిధంగా మహిళలను నగ్నంగా ఊరేగించడమే కాకుండా వారిపై అత్యాచారం చేసి, హత్యలు చేయడం ప్రపంచ దేశాల ముందు భారతదేశానికి తలవంపులు తెస్తుందన్నారు. సంఘీభావం ప్రకటించిన వారిలో కిన్నెర రవి, జన్ను మధుకర్ తదితరులు ఉన్నారు.

కాశిబుగ్గలో పాస్టర్ల నిరసన

మణిపూర్‌లో క్రైస్తవులపై, స్త్రీలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సోమవారం వరంగల్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిషప్ డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలపై, క్రిస్టియన్లపై, చర్చిలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న దమనకాండ పై ఇంతవరకు ప్రధాని మోడీ స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి సర్కార్ ఇలాంటి ఘటనలు ప్రవతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో వరంగల్ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యదర్శి యోబు, చైర్మన్ జేమ్స్, జాయింట్ సెక్రెటరీ జూపాక యాకోబు, ప్రతినిధులు విల్సన్, ఆరోగ్యం, సుమన్, మధు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు తక్షణం రూ.30వేలు అందించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిన బాధితులకు తక్షణ సహాయంగా రూ. 30 వేలు, ఇవ్వడంతోపాటు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టించాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బి ఆర్ నగర్, రాజీవ్ నగర్, రాజీవ్ గహకల్ప కాలనీ వరద బాధిత కుటుంబాలకు సిపిఐ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈసందర్భంగా మేకల రవి మాట్లాడుతూ ప్రకతి ప్రళయానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయని ఇండ్లు కూలడంతోపాటు ఇంట్లోని విలువైన వస్తువులు తడిసి లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు, సిపిఐ జిల్లా నాయకులు గుండె బద్రి, ఎండి యాకూబ్, గిరి బోయిన రాములు, యాదక్క, యాకూబ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్

నవతెలంగాణ-వరంగల్



గ్రామ పంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెట్ చేయాలనీ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 30 రోజుల నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది స్వీపర్లు, ఎలక్ట్రిషన్, కారోబార్లు, బిల్ కలెక్టర్లు, వారందరూ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని ధర్నాలు, దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గు చేటన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్స్ అన్నింటిని కూడా వెంటనే పరిష్కరిం చాలని బహుజన సమాజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో వరం గల్ జిల్లా మహిళా కన్వీనర్ సోమలక్ష్మి, జిల్లా కార్యదర్శి బద్రిసాగర్, వరంగల్ తూర్పు ఇన్చార్జ్ పుష్పలత, వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్‌నాగరాజు, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చాతర్ల వేణుగోపాల్, రాజు, ఎస్ఎస్‌యూ నాయకులు మనోజ్, వినోద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం అమలు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో కురిసిన భారీవర్షాలతో ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి గృహలక్ష్మి పథకాన్ని అమలుచేసి అన్నివిధాల ప్ర భుత్వంఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ధర్మరావుపేటలో సోమవారం పర్యటించి వర్ష బీభత్సానికి నిరాశ్రయులైన కుటుంబాలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల తీవ్రత వ్యవసాయదారుల మీద పడిందని అన్నారు. పత్తి రైతులు పంట నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం ఇంతవరకు పంటనష్టాన్ని అంచనా వేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. పంటనష్టపోయిన రైతులకు ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైన అన్నారు. వర్షాలుఅధికంగా పడడంతో వాగు పరిసరాల్లో పంటలు పత్తి, వరి, మొక్కజొన్న పంటలు పూర్తిగా వరద తీవ్రతకు కొట్టుకపోయాయని, పంటలు నష్టపోయిన రైతన్నకు అండగానిలవాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు సర్వే చేయలేదని గత ఏడాదిపంట నష్టపోయిన రైతాంగానికి ఇప్పటివరకు నష్టపరిహారం అందించలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా సంక్షేమ పథకాలను ప్రకటిస్తుందని కానీ వాటిని ఆచరణలో పెట్టడంలో విఫలమవుతుం దన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు కొత్తరేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. పాత రేషన్ కార్డుల స్థానంలో తెలంగాణ గుర్తింపుతో నూతన రేషన్ కార్డు జారి చేయలేదని, ప్రజలకు అందించే నిత్యవసర వస్తువులు మొత్తం రద్దుచేసి బియ్యం మాత్రమే ఇస్తూ ప్రజలను వంచనకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి పెంతలనరేష్, గోనె మహేందర్ ఇల్లు కోల్పోయిన బాధితులను తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై వృద్ధుల ఆందోళన



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సీతంపేటలో వృద్దుల నుంచి పంచాయతీ పన్నుల బలవంతపు వసూల్‌పై ఆందోళనకు గరవుతున్నారు. ప్రభుత్వం వృద్దులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఆత్మగౌరవంతో బ్రతకాలని కోరుతూ ప్రణాళికాబద్దంగా ముందుకు సాగుతుంది. అయితే కొంత మంది పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా పెన్షన్లు అందని ద్రాక్షగానే మారుతోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంఒక మంచి లక్ష్యంతో పెన్షన్ల పంపిణీ నిర్వహిస్తుంటే పంచాయతీ అధికారు లు మాత్రం పోస్టల్‌శాఖ సిబ్బందితో కలిసి పంచాయతీ పన్నుల బలవంతపు వసూళ్లకు పాల్పడడంపై పెన్షన్‌దారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంపై సంబంధిత పంచాయతీ కార్యదర్శి హరితను ఫోన్‌లో వివరణ కోరంగా అందుబాటులోకి రాలేదు.

దీంతో హసన్‌పర్తి సబ్‌పోస్టు మాస్టర్ బంగారు రాజును వివరణ కోరగా అలాంటిది తనదృష్టికి రాలేదని పంచాయతీ కార్యాలయంలో పెన్షన్ పంపిణీని నిలిపివేసి సీతంపేట బ్రాంచి పోస్టు ఆఫీసులోనే పంపిణీ చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్



నవతెలంగాణ-నర్సింహులపేట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని జిల్లా ఉప వైద్యాధికారి మురళీధర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో ఆయన పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని నిల్వ ఉంచకుండా దోమలకు ఆవాసాలు ఏర్పడకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రసన్నకుమారి,హెల్త్ అసిస్టెంట్ మిట్టకుల సత్యనారాయణ, శ్రీనివాస్, ఆశాలు వెంకటలక్ష్మి, జ్యోతి తదితరులు ఉన్నారు.

కస్తూర్బా పాఠశాలలో హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గహంలో ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కరుణాకర్ మొత్తం136 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా చాలావరకు అందరూ కళ్లకలకతో బాధపడుతున్నారు అని తెలిపారు. కంటి చుక్కల మందులు పంపిణీ చేశామన్నారు. జ్వరంతో బాధపడు తున్న విద్యార్థులకు మందుల పంపిణీ, రక్త నమూనా పరీక్షలకు పంపామని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల తగుజాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించా రు. సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం వనిత, ఆశాలు ఉపేంద్ర అనిత, హాస్టల్ స్టాఫ్ నర్స్ వనితాలు పాల్గొన్నారు.

పీడిత ప్రజల ఆశాజ్యోతి పూనం లింగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆదివాసి ముద్దుబిడ్డ, గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ దళపతి,పీడిత తాడిత ప్రజల ఆశాజ్యోతి సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు పూనేం లింగన్న అని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. పూనం లింగన్న నాలుగవ వర్ధంతిని సభను సోమవారం జిల్లా నాయకులు బాబు అధ్యక్షతన మహబూబాబాద్‌లోని బట్టు అంజయ్య భవన్లో జరిగింది. ఈ సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ పూనేం లింగన్నను 2019 జూలై 31న గుండాల మండలం రోల్లగడ్డ వద్ద ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ చేసింది ఉన్నారు లింగన్న చిన్నతనం నుండే విప్లవోద్యమానికి ఆకర్షితుడై ప్రతిఘటన ఉద్యమ దళాలలో చేరి గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ దళపతిగా,నార్త్ ఈస్ట్ తెలంగాణఈ కార్యదర్శిగా సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. ప్రధానంగా ఆదివాసి ప్రజల హక్కుల కోసం ఉద్యమించాడు. ఉద్యమ జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు,అడవిలో జీవిస్తున్న ఆదివాసి ప్రజానీకానికి రాజ్యాంగంలోని హక్కులను వర్తింపజేయాలని. సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు కలిపించాలని పోరాడిన ఉద్యమ వీరుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హలవత్ లింగన్న, అను సూర్య ఉన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెద్దవంగర



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు వస్తున్నాయని, వాటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కంటివైద్యులు కృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీ అనిల్, ఏఎన్ఎం హరిత, ఆశ కార్యకర్తలు కవిత, సునిత, మంజుల పాల్గొన్నారు.

తొలిమెట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎంఈవో గుగులోతు రాము

నవతెలంగాణ-నెల్లికుదురు



విద్యార్థుల్లో ప్రాథమిక సామర్థ్యాలను పెంపే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము ఉపాధ్యాయులకు సూచించారు. రేపటి నుండి మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు నిర్వహించే మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమానికి సన్నాహక సమావేశాన్ని డిఆర్పి లతో కలిసి సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 2నుండి 8 వరకు సబ్జెక్టుల వారిగా శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు ఈనెల 2,3 తెలుగు, 4 5 తేదీల్లో గణితం, 7, 8 తేదీల్లో ఇంగ్లీషు సబ్జెక్టులపై డిఆర్పిలు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ శిక్షణా కార్యక్రమానికి షెడ్యూల్ వారిగా ఉపాధ్యాయులు హాజరవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు రాజ్‌కుమార్, రాకేష్, మహేందర్, యుగేందర్, లింగమూర్తి, యాకేందర్, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ సిఆర్పి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లపూస పల్లి గ్రంథాలయానికి రూ.3వేల విలువగల ఇంగ్లీషు కథల పుస్తకాలు, హాస్య కథల పుస్తకాలు, నీతి కథల పుస్తకాలు తాళ్ల పూస పల్లి గ్రామ వాస్తవ్యులు పెద్దలు గొర్రె వెంకన్న బహూకరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం కాలేరు యాదగిరి,గొర్రె వెంకన్న లు మాట్లాడుతూ వెంకన్న అందించిన పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అని అన్నారు. పుస్తకము ప్రతి విద్యార్థి మనసును వికసింప చేస్తుందని, విజ్ఞానాభివద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి బహుకరించటం గొప్ప విషయం అని అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.కోటియా, జి.గోపికృష్ణ, సిహెచ్.కుమారస్వామి, ఎస్. మల్లారెడ్డి, ఎం.రమేష్, ఎండి పాహీం పాల్గొన్నారు.

రాహుల్ గాంధీతోనే తెలంగాణ అభివృద్ధి

నవతెలంగాణ-నెల్లికుదురు



రాహుల్ గాంధీ నాయకత్వంలోనే తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళినాయక్ అన్నారు. మండలంలోని ఎర్రబెల్లిగూడెం, మేచరాజుపల్లి గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ హాయంలోనే తెలంగాణ రాష్ట్రంపూర్తిస్థాయిలో అన్నివర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. అనంతరం మేచరాజు పల్లి గ్రామంలో గోపయ్య, ఎర్రబెల్లి గూడెం మాజీ ఎంపీటీసీ బొమ్మెర సుజాత మృతిచెందగా మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లె యాకయ్య కు ఇటీవల చేయి విరగగా అతనిని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీనాయక్, జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మ రెడ్డి, ఇట్టే దేవందర్ రెడ్డి, బండారి మల్లయ్య, గోగుల, భాస్కర్, సొంటిరెడ్డి అశోక్ రెడ్డి, పనికర విజేందర్, కర్ర వెంకటరెడ్డి, కర్ణాకర్, వెంకటేష్, హరికృష్ణ, పనికర ఉపేందర్, జిలకర కరుణాకర్, ఘటిగొర్ల సింహాద్రి, కాకర్ల వెంకటేష్, నరాల కోమరయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర



అనారోగ్యానికి గురైన చిన్నవంగర బీఆర్ఎస్ నాయకులు జలగం శేఖర్ ను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి విజయ్ పాల్ రెడ్డి, గ్రామ రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి జాటోత్ రవీందర్ తదితరులు ఉన్నారు.

ప్రజల ఫిర్యాదులకు న్యాయం జరగాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి కలెక్టరేట్లో దరఖాస్తులు ఇచ్చిన పేదలకు న్యాయం జరగాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా గార్ల మండలం పుల్లూరు గ్రామానికి చెందిన సర్పంచ్ మాలోతు జ్యోతి తమ గ్రామపంచాయతీ లోని విద్యుత్ సమస్యలపై నగదును గ్రామపంచాయతీ ఖాతా ద్వారా చెల్లింపు చేసి 2 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అట్టి పనులను చేపట్టలేదని విద్యుత్ అధికారులను వివరణ అడగగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమస్యను పరిష్కరించి గ్రామ పనులనుచేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన కట్ట వీరన్న తమ పూర్వపు ఇంటినెంబర్ ఆన్లైన్‌లో కనపడుటలేదని సరిచేసి ఆన్లైన్లో ఇంటి నెంబరు నమోదుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్దవంగర మండలం పోచారం గ్రామానికి చెందిన టి.శ్రీనివాస్ గత 28 ఏళ్ల క్రితం కొనుగోలు చేసి పహనీలో తనపేరుపై ఉన్న భూమిని పక్కరైతు ఆక్రమించుకున్నాడని తన భూమి సరిహద్దులపై టీ-పస్ ద్వారా ఇప్పటికి రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు సర్వేచేసి హద్దులు నిర్ణయించలేదని చర్యలు తీసుకొని తగున్యాయం చేయాలని కోరారు. కేసముద్రం మండల కేంద్రాని కి చెందిన వి.శ్రీనివాస్ తనుఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నానని కూలి పని చేసుకుంటు కుటుంబానికి పోషిస్తున్నానని టెంట్ హౌస్ పెట్టుకొనుటకు దళిత బంధు పథకాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

సీరోలు మండలం కంపల్లి గ్రామానికి చెందిన చింతమల్ల మనెమ్మ తన తండ్రి విఆర్ఏగా తహసీల్దార్ కార్యాలయం సీరోలులో పనిచేస్తున్నాడని తన తండ్రికి 75సంవత్సరాలు ప్రభుత్వం ఈ మధ్యనే విఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ వారసులకు అర్హత గల ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించి నందున తన తండ్రి ఉద్యో గం తనకు ఇవ్వాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో (155) దరఖాస్తులను వివిధ శాఖలకు సత్వర పరిష్కారానికై ఆదేశించారు. ఈ ప్రజావా ణిలో జెడ్పి సీఈఓ రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారు లు, మండల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బాధితులకు అండగా పోలీస్ : ఎస్పీ శరత్ చంద్రపవార్

నవతెలంగాణ-మహబూబాబాద్

శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జీలను జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధి తులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవా లని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని బరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగేనేరాలపట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.



బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని పగిడిపల్లి గ్రామం బాబోజీ తండాకు చెందిన బానోత్ వెంకన్న (35) గడ్డి మందు తాగి మహబూబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సంఘటన స్థలానికి వెళ్లి మతదేహానికి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మతునికి భార్య, ముగ్గురు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు మంగ్య నాయక్, వెంకన్న, మంగీలాల్, మాజీ ఎంపీటీసీ యాకుబ్, మాజీ సర్పంచ్ బావ్ సింగ్, రమేష్, కోటి, సూర్య ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అమీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల మెనిఫెస్టోలో జూనియర్ కళాశాలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటి వరకూ అమలు కాలేదని ఆరోపించారు. రాష్ట్రంలో చాలా కళాశాలల భవనాలు శిధిలావస్థకు చేరినా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. కళాశాలలో స్లాబులు పెచ్చులుఊడి మీద పడుతున్నా యోని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. జూనియర్ కళశాలలోని విద్యార్థులు ఆటలకు దూరం అయ్యారని అన్నారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం అమలు చేయకపోతే విద్యార్థులను ఏకంచేసి ఉద్యమం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ నాయకులు జ్యోతి, నాయకులు మహేష్, నవీన్ ,అభిలాష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను కోల్పోయిన వారికి జీవనోపాధి కల్పించండి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ పేరుపై రజక వత్తిదారుల కోసం రజక కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని ఆసంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, సంఘం గౌరవ అధ్యక్షులు నల్లూరి రామలింగం లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ నాగేంద్ర ప్రసాద్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రజకవత్తిదారులందరూ వత్తిని కోల్పోయి జీవనోపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లి బ్రతుకులు వెళ్లదీసుకుంటున్నారని, వత్తిని కోల్పోయి వలస వెళ్లిన వారికి ఆర్థిక సహకారం అందించి వారి స్వశక్తిపై బ్రతికేలా ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. బీసీ సామాజిక వర్గ కులాలలో అందరికన్నా వెనుకబడిన సామాజిక వర్గం రజకులే అని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తుల వారికి ఇటీవల ప్రకటించిన ఆర్థిక సహకారంలో రజకులకు ప్రత్యేక గుర్తింపునిచ్చి ఆదుకోవాలని అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గల 117 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో రజక వృత్తిదా రులకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ పేరుపై కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రజకవత్తిదారులందరూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలేనని కమ్యూనిటీ భవనం నిర్మించి ఇస్తే ఎలాంటి ఫంక్షన్లు జరిగినా అందులో జరుపుకోవడానికి వీలుగా ఉంటుంది కాబట్టి తక్షణమే కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మల సోమయ్య, పొడగంటి శేఖర్, జిల్లా నాయకులు చింతల సందీప్, మధు, ఓరుగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు విధించే హక్కు దేవసేనకు లేదు

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యారినత సంఘాలు మీడియా వ్యవస్థలు బయటకు తీస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారిని దేవసేన విద్యార్థి, స్వచ్ఛంద మీడియా సంస్థల పై అనాధికార నిషేధాన్ని, ఆంక్షలు విధించి అమలు చేయడం అప్రజాస్వామికమని, ఇలాంటి నిర్ణయాలు తీసుకునే హక్కు దేవసేనకు లేదని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని ముస్తఫానగర్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో హైస్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీల వరకు ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దష్టికి తీసుకవస్తున్న విద్యార్థిసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మీడియాను విద్యాసంస్థల్లోకి రానీయకుండా విద్యాశాఖ అధికారులచే అణధికారిక ఆంక్షలు విధించడం కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ, అప్రజాస్వామిక పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నారో సీఎం కేసీఆర్ తన మనుమడైన హిమాన్షును అడిగి తెలుసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, ప్రవీణ్, మహేందర్, జైపాల్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

9న తొర్రూర్‌లో బోనాలు

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు



ఆగస్టు తొమ్మిదిన తొర్రూరులో బోనాలు నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతితో కలిసి బోనాల పండుగ నిర్వహణపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ అయ్యను విచారించిన తర్వాతనే బోనాల పండుగ 9న బుధవారం నిర్వహించుటకు ఖరారు చేసామని చెప్పారు. కావున తొర్రూరు పట్టణ ప్రజలందరూ 9న బోనాల పండుగలు జరుపుకోవాలని తెలిపారు. రుతుపవనాలు ప్రవేశించి వర్షాకాలం ప్రారంభం కాగానే మలేరియా, టైఫాయిడ్ విష జ్వరాలతో ఇతర సీజనల్ అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలను చల్లంగా చూడాలని ఈ బోనాల పం డుగ నిర్వహిస్తామన్నారు. ఈ సీజనల్ వ్యాధుల నివారణకు బోనాల పండుగకు సంబంధం ఉందన్నారు. వేపాకు క్రిమినాశనిగా పనిచేస్తుందని అందుకే రోగ నిరోధకం కోసమే ఇంటికి వేపతోరణాలు కడతారని, బోనాల కుండకు వేపాకు కట్టడం కాకుండా మహిళలు వేపాకులు పట్టుకుంటారన్నారు.

పసుపు నీళ్లుచల్లడం అందుకే మొదలైందని అంటారు. భోజనం ప్రకతి అయితే దాని విక్రుతిపదమే బోనం అంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎన్నామనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ బుసానిరాము, గుగులోత్ శంకర్, కొలుపూల శంకర్, నాయకులు దొంగరి శంకర్, కార్నె నాగరాజు, దరవత్ జైసింగ్, బిజ్జల అనిల్,తూర్పాటి రవి, గుండాల నర్సయ్య, ఏఈ వంశీ, పురోహితులు యాదగిరి, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో లింగన్న వర్ధంతి సభలు



నవతెలంగాణ-బయ్యారం

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నేత, అజ్ఞాత దళపతి, లింగన్న 4 వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని వెంకట్రాంపురం, గంధంపల్లి, కొత్తపేట, అల్లిగూడెం, బాలాజీపేట, ఇసులాపురం గ్రామాలలో వర్ధంతి సభలు నిర్వహించడం జరిగింది. ఈ సభలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడు తూ లింగన్న చిన్నతనం నుండి విప్లవరాజకీయాలకు ఆకర్షితుడై ప్రతిఘటన ఉద్యమంలోకి 1997లో అడుగుపెట్టాడని ఆనాటి నుండి తను అమరత్వం చెందే వరకు పీడిత ప్రజల కోసం, అట్టడుగు వర్గాల ప్రజల కోసం, నిరంతరం కొట్లాడుతూ నీటిలో చేపల ప్రజల మధ్య ఉంటూ అనేక ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తూ వచ్చాడని, ఇదే క్రమంలో ఇల్లందు గుండాల టేకులపల్లి మండలాలలో ఓపెన్ కాస్ట్ బావులు తీయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సందర్భంలో వేలాది మంది ప్రజలని సంఘటిత పరిచి ఓపెన్ కాస్ట్ బావులకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాడని వారన్నారు. మరోవైపు హరితహారం పేరుతో ఆదివాసీలు పేద ప్రజలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆక్రమించు కోవడానికి ఫారెస్ట్ వాళ్లు ప్రయత్నిస్తున్న సందర్భంలో వందలాది మంది ప్రజలను సమీకరించి ఫారెస్ట్ వాళ్లు పోడు భూములను ఆక్రమించు కోకుండా ప్రజల ద్వార తీవ్ర ప్రతిఘటనని కొనసాగించాడని, ఈ క్రమంలో ఫారెస్ట్ వాళ్లు ప్రభుత్వము లింగన్న బ్రతికి ఉంటే ప్రజల భూములను ఆక్రమించుకోవడం సాధ్యం కాదని భావించి ఎలాగైనా తనను హతమార్చాలని భావించి జులై 31 2019న రోల్లగడ్డ అటవీ ప్రాంతంలో పందిగుట్ట వద్ద షెల్టర్ తీసుకొని ఉన్న తన దళంపై వందలాది మంది పోలీస్ మూకలు ఎలాంటి హెచ్చరికలు లేకుండా దొంగ చాటున విచక్షణ రహితంగ కాల్పులు జరిపిందన్నారు.

ఈ సభలలో మండల నాయకులు తోకల వెంకన్న, రామచంద్రుల మురళి, చింత వెంకన్న, చందు వీరన్న, గ్రామ నాయకులు పెనక నారాయణ, గడ్డం బిక్షం, యాతం రమణారెడ్డి, బొల్లం సోమక్క, రాజు, వెంకటేష్, కందగట్ల రాముడు, మెరుగుమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వీధి కుక్కల స్వైర విహారం..

శునకాల స్వైర విహారంతో బెంబేలెత్తుతున్న ప్రజలు

స్పందించని అధికారులు ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-నర్సింహులపేట



గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మత్యు సింహాలుగా మారుతున్నాయి విశ్వాసానికి మారుపేరుగా నిలిచే శునకాలు దాడులకు తెగబడుతున్నాయి. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో తండాలలో వ్యాప్తంగా గ్రామ పంచాయతీలోని ప్రతి గ్రామంలో సుమారు 20 నుంచి 25పైగా వీధి కుక్కలు ఉన్నాయి గ్రామాలలో స్వేచ్ఛగా గుంపులుగా స్వైర విహారం చేస్తూ కనపడిన వృద్ధులు చిన్నారులు మహిళలపై దాడులకు తెగబడుతున్నాయి వీధి కుక్కల దాడులు రోజు రోజుకు పెరుగుతుండడంతో చిన్నపిల్లలు వద్దులు రోడ్డు వెంబడి నడవాలంటే జంకుతున్నారు రాత్రి వేళలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ గ్రామస్తులకు వాహనదారులకు దడ పుట్టిస్తున్నాయి వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా కనీసం కుక్కలను కట్టడి చేయకపోవడం విడ్డూరం అని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఆరుబయట ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు ప్రజలపై ఎగబడి కరుస్తున్నాయి తీవ్ర గాయాలయ్యాయ తీవ్రంగా కుక్కల దాడిలో గాయాల పాలైన ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు స్పందించి మెరుగైన చికిత్సను అందించారు వీధి కుక్కలు వీరంగం సష్టిస్తూ చిన్నారులు పెద్దలు అనే తేడా లేకుండా వారిపై విచక్షణారహితంగా దొరికిన చోట్ల భయంకరంగా దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి ఇటీవల కాలంలో నిత్యం కుక్క కాటు బాధితులు అనేకమంది ప్రభుత్వాసుపత్రికి వస్తున్నారు ప్రాణ సంకటంగా మారిన కుక్క కాట్లతో కుక్కలబెడద తీవ్రరూపం దాల్చేపరిస్థితికిఅర్థం పడుతుంది. నరసింహుల పేట మండల కేంద్రంలో గొర్ల మందపై కూడా కుక్కల దాడి చేసి సుమారు 25 గొర్లపై కొరికి చంపి నట్లు యాదవులు తెలిపారు వీటి విలువ లక్షల రూపాయలలో నష్టపోయినట్లు తెలిపారు ఇంతవరకు అధికారులు మాకు ఏం సాయం కూడా చేయలేదు అని అని యాదవ సంఘం నాయకులు చెప్పారు సంఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు తరువాత పట్టించుకోవడం లేదు ఇదే విధంగా కొనసాగితే చిన్నారుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నట్లే ప్రజాప్రతినిధులు అధికారులు దాడులు చేస్తున్న కుక్కలపై ఇప్పటికైనా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : ఏపీఎం

నవతెలంగాణ-నెల్లికుదురు



మహిళలు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందాలని నెల్లికుదురు మండల ఏపిఎం వరదయ్య అన్నారు. మండల కేంద్రంలోని మయూరి మండల సమైక్య కార్యాలయంలో సోమవారం 14వ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం బ్యాంకు రుణాలను ఇస్తుందని వాటితో ఏదో ఒకటి మంచి కార్యక్రమాన్ని ఎంచుకొని దాన్ని అభివద్ధి చేసుకుంటూ మహిళలుదాని ద్వారా రోజువారిగా లబ్ధి చేకూరేందుకు కషి దానితో వచ్చినటువంటి లాభాలను కొంత వారు ఉంచుకొని కొంత కిస్తీల ప్రకారంగా బ్యాంకు ఇచ్చిన రుణాన్ని కట్టుకోవాలని అన్నారు అంతే కాకుండా శ్రీనిధి లోను తీసుకొని వాళ్ళు వ్యక్తిగత అవసరాలు తీర్చుకొని మరలా కూడా కట్టాలని అన్నారు. ఇలా తీసుకోవడం వల్ల మహిళా సంఘం ఒక ఫ్యాక్టరీ నడుపుకొని గ్రామంలో ఆదర్శప్రాయంగా ఉండే వధంగా సహకరించాలని అన్నారు నెల నెల వారీగా గ్రామాలలో మహిళా సంఘాలు సమావేశం నిర్వహించుకొని మన చేసిన కార్యక్రమాలను రికార్డులను రాసుకుంటూ సమాజానికి ఆదర్శప్రాయంగా నిలవాలని అన్నారు. అనంతరం వివిధ గ్రామాల గ్రామ సమైక్య అధ్యక్షురాలు కలిసి నలుగురు మహిళలు మండల సమైక్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు. మండలంలోని మేచరాజుపల్లికి చెందిన ఆమెను మహిరి మండల సమైక్య అధ్యక్షురాలుగా పెరుమాండ్ల కవిత , బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామానికి చెందిన మయూరి మండల కార్య దర్శి గా తాళ్ళ సునిత , కోశాధికారి సంధ్యారాణి ను ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు రామానుజం , మహేందర్ వెంకటయ్య , పుల్లయ్య, పద్మ డిఎంజి రమేష్ అకౌంటెడ్ పుష్పలత వివిధ గ్రామాల వివో లు తది తరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షుడు పట్లమధు డిమాండ్ చేశారు.. నెల్లికుదురు మండలంలోని విద్యార్థులతో కలిసి సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మండలంలోని చాలా ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరాయి అన్నారు. చాలా పాఠశాలలలో విద్యార్థులకు మూత్రశాలలు లేవన్నారు. మండలంలో మన ఊరు-మనబడి కార్యక్రమం అన్ని పాఠ శాల వర్తింపజేయాలి అన్నారు.. అలాగే మండలంలోని చాలా పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. మనఊరు-మనకార్యక్రమం కాంట్రాక్టర్ల పాలు అయింది అన్నారు. మండలంలో ఉన్న పాఠశాలలకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. అలాగే రాష్ట్రంలో, దేశంలో నిత్యావసర ధరలు పెరుగుతున్న విద్యార్థుల మెస్,కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో అమీర్,నాయకులు వెంకటేష్,మహేష్,నవీన్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండి శివకుమార్

నవతెలంగాణ-నెక్కొండ



మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ బండి శివకుమార్‌ని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి తెలిపారు. నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన నాయకత్వానికి, సహకరించిన దొంతి మాధవరెడ్డి, పీసీసీ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పరకాల ఇంచార్జీ వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల సాగరిక రాష్ట్ర కార్యదర్శి గట్టుముక్కల రమాకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నడికూడ



టిపిసిసి రేవంత్ రెడ్డిని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్, పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్క నాయకుడు శ్రద్ధగా పనిచేయాలని టిపీసిసి రేవంత్ రెడ్డి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంటెరు రామూర్తి, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, మలక్ పేట మాజీ సర్పంచ్ అల్లం రఘు, నారాయణ, మంద రామ్ చెందర్, మంద నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ మాచబో యిన రాజు, మాచబోయిన అజయ్, పుట్ట రాజు మర్యాద పూర్వకంగా కలిశారు.

యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని కొండూరు గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో నిర్మిస్తున్న యాదవ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ కర్ర సరితరవీందర్‌రెడ్డి అధ్యక్షతన ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మంత్రి అన్ని కులాలకు ప్రాముఖ్యతను ఇస్తూ కమ్యూనిటీ హాల్ భవనాలు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొండూరు పెద్ద చెరువు మత్తడిపోయడం వల్ల స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు వరద తాకిడికి కొట్టుకుపోవడంతో ప్రజాప్రతినిధులు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ శ్రీప్రియ, మండల రైతు బంధు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉప సర్పంచ్ కొమ్ము రాజు, ఉపేందర్, ఆవుల కేశవ రెడ్డి, కరీముల్ల సోమేశ్వర్ రావు, పులి సోమయ్య, వేల్పుల బిక్షపతి, కొమ్ము కుమార్,ఆలకుంట్ల వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

నవతెలంగాణ-హన్మకొండ



సిఐ నుండి ప్రమోషన్ పొంది కాజీపేట ఏసిపిగా చేరిన డేవిడ్ రాజ్‌ను సోమవారం వారి కార్యాలయంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎం ఎస్ పి జాతీయ నాయకులు, పుట్ట భిక్షపతి మాదిగ, ఎంవైఎస్ రాష్ట్ర నాయకులు ,జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజుమాదిగ, వరంగల్ జిల్లా ఇంఛార్జి గద్దల సుకుమార్‌మాదిగ, జిల్లా కన్వీనర్ మంద చిన్నరాజు మాదిగ , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి చేతళ్ళ శివమాదిగ, జిల్లా నాయకులు మంద వర్ధన్ మాదిగ తదితరులు ఉన్నారు.

మోకు దెబ్బ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నల్లబెల్లి

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ మండల నూతన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ సూచనల మేరకు డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. మోకు దెబ్బ మండల కమిటీ అధ్యక్షునిగా పెరుమండ్ల రాజు కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిప్పని రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తండా సంపత్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఏరుకొండ సదానందం గౌడ్, చిర్ర రమేష్ గౌడ్, కోశాధికారి కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ



నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భూపాలపల్లి నియోజకవర్గంలోనీ మోరంచపల్లె గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకోగా, నిరాశ్రయులకు సోమవారం తెలంగాణ జాగతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ 2 క్వింటాళ్ల బియ్యాన్ని తన వంతు సహాయంగా అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వేడుకున్నారు.


వరద బాధితులకు బియ్యం, దుప్పట్ల పంపిణీ

కాశిబుగ్గ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దేశాయిపేటలోని ముంపు ప్రాంతాల్లోని వరద బాధితులకు సోమవారం విఏకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి తూర్పు నియోజకవర్గ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ వరద ముంపు ప్రాంతాలలో పర్యటిస్తున్న అధికార బిఆర్ఎస్‌పార్టీ నాయకులు బాధిత కుటుంబా లను పరామర్శించడం కాకుండా తగిన నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భాగం హరిశంకర్, కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షుడు జన్ను సుబ్రహ్మణ్యం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ అపురూప రజనీష్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ హనుమాన్ శర్మ పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

నవతెలంగాణ-హనుమకొండ



రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిరసనగా ధర్నా చేయడం జరిగింది.గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాధర్నా కార్యక్రమానికి జక్కు రాజు గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో తొమ్మిది సంవత్సరాలుగడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీ ఉద్యోగులను దేవతలను దేవుళ్ళుగా పేర్కొని ఈరోజు వారి డిమాండ్స్ ను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారని కరోనా సమయంలో జీవితాలను పణంగా పెట్టి ప్రజలకు అత్యవసర సేవలను అందించడంలో గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రంగా కృషి చేశారని గుర్తు చేశారు.

టిఆర్ఎస్ లో నిర్ణయించిన కనీస వేతనం రూ.19500లు జీవో నెం.60 ప్రకారం స్వీపర్‌కు రూ.15600 పంపు ఆ పరేటర్లు, ఎలక్ట్రీషన్ డ్రైవర్స్, బిల్ కలెక్టర్‌కు రూ.19500 చెల్లించాలి విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అదే విధంగా అత్యంత పేదరికంలో ఉన్న కార్మికులు ఇండ్లు లేని వాళ్లకు గృహలక్ష్మి కింద రూ.10 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు కేటాయిం చాలని అదేవిధంగా అనారోగ్యం పాలైన కార్మికులకు ఆరోగ్య ఇన్సూరెన్స్ చెల్లించా లని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటికి గత 26 రోజులుగా గ్రామ పంచా యతీ సిబ్బంది సమ్మెలో ఉన్నంగా రాష్ట్రవ్యాప్తంగా వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని ప్రత్యామ్నాయ సిబ్బందిని నియమిస్తామని పేర్కొనడం సిగ్గుచేటని వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే .బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టి ఉప్పలయ్య, సదానందం, రాజన్న, ఆనందం మల్లారెడ్డి, రవీందర్, సారయ్య, బండి రమేష్, రవి, మాట్ల భాస్కర్, రంజీవి, నరేష్, వెంకటస్వామి, ఏఐటియుసి జిల్లా నాయకత్వం మద్దెల ఎల్లేష్, ఓదెలు, మునగాల బిక్షపతి, శంకర్నాయక్, గుంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ జోక్యంలేకుండా 'దళితబంధు' అమలు చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ / సుబేదారి

దళితబంధు పథకాన్ని రాజకీయ జోక్యం లేకుండా అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ డిమాండ్ చేశారు. సోమవారం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టరేట్ ల ముందు ధర్నా నిర్వహించారు. ఏకశిలా పార్కు నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టి దళిత బంధువు పథకం అమలు చేయడంలో చిత్త శుద్ధిని ప్రదర్శించడం లేదని అంగ బలం ఆర్థిక బలం ఉన్న ఎమ్మెల్యేల అనుచర వర్గాలను సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దళిత సామాజిక వర్గానికి పక్కా గృహం అనేది కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉందని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి, దళితులను ప్రభుత్వం మోసం చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో పరిపాలన చేస్తున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం సంక్షేమాలను ఆ పథకాలను సకాలంలో అందించడంలో తీవ్ర జాప్యం చేస్తోందని అన్నారు. దళిత బంధు పథకం దళార్ల పాలవుతుంటే చోద్యం చూస్తుందే తప్ప తగు చర్యలను తీసుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగి ఎలేందర్, జన్ను రవి, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మల మనోహర్, రెంటాల దేవా, నాయకులు రాజారపు రత్నం, రాచర్ల రాజేందర్, ఓరుగంటి శ్రీనివాస్, బత్తుల సుప్రియ, జన్ను రాజు, మహేష్, రాజేష్, మర్రి విజయ్, దేవరాజు, శంకర్, తెలంగాణ ప్రజానాట్యమండలి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టేపాక రవి, పల్లె రామ, భైరపాక అనిత, గాద భూషణం, గట్టయ్య, రాజారపు శిరీష, రాచమల్ల కుమార్, మునగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల ద్వారానే మౌలిక సమస్యలు పరిష్కారం

జీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గన్నెబోయిన వెంకటాద్రి

కన్నారంలో కామ్రేడ్స్ దేవులపల్లి, నాగిరెడ్డిల సంస్మరణ సభ

నవతెలంగాణ-వేలేరు



భారతదేశంలో విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గన్నెబోయిన వెంకటాద్రి కన్నారంలో అన్నారు. మండలంలోని కన్నారంలో ఓపిడిఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మార్క వెంకటయ్య అధ్యక్షతన భారతవిప్లవ పంథా నిర్మాతలు అమరులు కామ్రేడ్స్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి ల 'సంస్మరణ సభ' ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటాద్రి మాట్లాడుతూ భారతదేశంలో విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని, భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి.. సాధించడం కోసం వ్యవసాయక విప్లవం ద్వారా మాత్రమే ఉద్యమాలు నిర్మించగలుగుతామన్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి మితవాద వైఖరిని అనుసరించి పార్లమెంట్ పంథా మార్గంలోకి వెళ్లి ప్రజాసమస్యలు గాలికొదిలేసి రివిజనిస్టులుగా మారాయన్నారు. ఇక ఎంఎల్ గ్రూపులు అతివాద, అవకాశవాద తప్పుడు పంథాలు చేపట్టి దెబ్బతిన్నాయి. భారత విప్లవ రథసారథులు డివి, టిఎన్ లు చూపిన జనతా ప్రజాతంత్ర విప్లవ బాటలో విప్లవోద్యమాన్ని నిర్మిస్తున్నాము. ఈ ప్రజా యుద్ధ పంథాలో ప్రజలందరూ ఐక్యతా పోరాటం చేయాలన్నారు. యుసిసిఆర్ఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పోలెబోయిన ముత్తయ్య మాట్లాడుతూ కన్నారం ప్రజలు పోరాడి 211 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని సాగుచేసుకుంటున్నారని ఇది ఈ ప్రజాయుద్ధపంథా గొప్పతనమని ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలన్నారు. ఎన్నో సాహిత్యాలు,సైద్ధాంతిక పరమైన విషయాలు మనకు అందించిన గొప్ప సిద్ధాంతకర్త కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరావు మార్గం మనదేశంలోనే సమ సమాజ నిర్మాణానికి బాటలు చూపిన మహోన్నత మైన వ్యక్తి అని అన్నారు.

కామ్రేడ్స్ డివి, టియన్‌లు చూపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల అనుభవాల ఆధారంగా భారత ప్రజలకు చూపిన ప్రజాయుద్ధ పంథా ద్వారా మాత్రమే పరిష్కారం అవుతాయని భారత ప్రజలను మోసం చేస్తున్న భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ, బడాబూర్జువాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకోవాలన్నారు. ప్రజలు ఐక్యంగా నిలబడి పోరాటం జరిపిన నాడే మౌలిక మార్పు తీసుకువస్తారని దీనికి అందరూ సిద్ధపడి ఉండాలన్నారు. కార్యక్రమంలో కామ్రేడ్ కల్తి లెనిన్, డిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి, గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పొన్నాల సమ్మయ్య, గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఇజగిరి రవీందర్, ఓపిడిఆర్ వేలేరు మండల నాయకులు కామ్రేడ్ కాశీబోయిన ఎల్లయ్య, గ్రామీణ పేదల సంఘం కన్నారం గ్రామ అధ్యక్షులు కామ్రేడ్ బొల్లం కనకయ్య, కామ్రేడ్ సింగారపు శాంత, కామ్రేడ్ ఖాత కొమురయ్య, నవోదయ కళాకారులు, బాలకష్ణ, పాపారావు, నందు, నాగేశ్వరరావు విప్లవ గేయాలు ఆలపించారు. సంస్మరణ సభ లో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ముల్కనూర్ డెయిరీ అభివృద్ధికి నిరంతర కృషి : ప్రవీణ్‌రెడ్డి




నవతెలంగాణ-భీమదేవరపల్లి

ముల్కనూర్ మహిళా సహకార డైరీ అభివద్ధి కోసం నిరంతరంగా కషి చేస్తున్నట్లు ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా డైరీ 21వ వార్షికమసభ సోమవారం జరిగింది ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేయాలని సూచించారు డైరీ మరింత ఉన్నత స్థాయిలోకి రావడానికి మహిళలందరికీ కషి అవసరమన్నారు 1 డైరీ ద్వారా మహిళలు 14 కోట్ల బోనస్ తీసుకోవడం గొప్ప విషయమన్నారు జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 206 సంఘాల ద్వారా 23 వేల మంది సభ్యులు డైరీకి పాలు అందిస్తున్నారని తెలిపారు డైరీ మరింత విస్తరణ కోసం నూతన సంఘ భవనాలు ఏర్పాటు కోసం కషి చేస్తున్నట్లు తెలిపారు రైతులకు పాడే పరిశ్రమపై శాస్త్రీయ పద్ధతులతో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ మాట్లాడుతూ రాబో బ్యాంక్ ఫౌండేషన్ సహాయంతో 19 పశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మార్కెట్లో ప్రస్తుతం ఉన్న పోటీని ఎదుర్కొంటూ భవిష్యత్తులో వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించేందుకు అధునాతన మిషనరీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు అనంతరం పాల పరిమాణం సహకార పద్ధతులు సంఘంతో సభ్యుల లావాదేవీలు పాడి పశువుల నిర్వాహన సంఘం ఆర్థిక లావాదేవీలు నిర్వహించడంలో ముందున్న ఉత్తమ సంఘాలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తొర్రి మణెమ్మ, కొండం సరోజన, ఆశపతి వీర సోమమ్మ, కొండం సుజాత, గుగులోతు సుజాత, జంపాల రాజేశ్వరి, నల్లాల సులోచన, పింగిలి రజిత, దొంతరబోయిన రజిత, మామిడాల శోభారాణి పిలికాసి అరుణ పాల్గొన్నారు.

మణిపూర్ క్రైస్తవులపై హింసను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలి





నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుములబాల

మణిపూర్ క్రైస్తవులకు లక్ష్యంగా చేసుకొని చేస్తున్న హింసను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా నిరసన ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుములబాల హెచ్చరించారు. సోమవారం హనుమకొండ సిబిసి చర్చినుండి క్యాథలిక్ ,ప్రొటస్టెంట్ సంఘాలు సంయుక్తంగా మణిపూర్లో జరుగుతున్న హింసకాండను ఆపాలని బాధితులకు సంఘీభావంగా హనుమకొండ కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బిషప్ ఉడుముల బాల మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న హింసపై ప్రధాని మోడీపెదవి విప్పాలని డిమాండ్ చేశారు.ప్రధాని మౌనం ప్రమాదకరమని మోడీ ఉద్దేశించి అన్నారు. రెండు జాతుల మధ్య ప్రారంభమైన ఘర్షణ క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని జరగడం బాధాకరమన్నారు. క్రైస్తవ మహిళల ను అత్యాచారం చేసి చంపేస్తున్నారన్నారు. ప్రధాని చర్యలు తీసుకోనందున రాష్ట్రపతి ద్రౌపదిముర్ము మణిపూర్లో శాంతిభద్రతలను కాపాడాలని, క్రైస్తవులకు జరుగుతున్న దాడులను ఆపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో వారిలోని క్రైస్తవ మందిరాలను ధ్వంసం చేసి దహనం చేశారు అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, మేధావులు, లౌకికవాదులు ప్రజాస్వామ్యవాదులు, మణిపూర్ హింసను ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

వరంగల్ ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ అధ్యక్షులు ఫాదర్ దామెర ఐజాక్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా ఖ్యాతి గడిచిన భారతదేశంలో మణిపూర్‌లో క్రైస్తవులపై దాడి జరగడంతో అంతర్జాతీయంగా భారత్ ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి వచ్చిందన్నారు. మణిపూర్లో క్రైస్తవ మహిళలకు ఆత్మరక్షణ లేకుండా పోయిందన్నారు. కేంద్రప్రభుత్వం సత్వరమే మణిపూర్లో శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారుల్లో ప్రార్థనలు చేస్తూ మణిపూర్ కుకీలకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిసిఎఫ్ ఉపాధ్యక్షుడు పాస్టర్ జోసెఫ్ ప్రభాకర్, టిసిఎఫ్ చైర్మన్ బిషప్‌జాన్‌మార్కండేయ, పాస్టర్ కురియన్, ఫాదర్ బాలశౌరి, విజయపాల్, కాసు. మారెడ్డి ,ఫాతిమా కేథడ్రల్ చర్చ్ ప్రెసిడెంట్ బొక్క దయాసాగర్ ,సిబిసి చర్చి ప్రెసిడెంట్ క్రిష్టఫర్, సిస్టర్ కల్పన, ఫాదర్ కమల్, ఆర్.రాజా మోహన్‌రావు, దానం పి.ఇమ్మానియేల్,మాజీ కార్పొరేటర్ డిన్న తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం పనులతో విరిగిపోయిన చెక్ డ్యాం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని మడిపల్లి శివారు సోమరకుంట తండా వద్ద నెల్లికుదురు మండలం రామన్నగూడెం పరిధిలోగల ఆకెరు వాగుపై కట్టిన చెక్ డ్యాం పగిలి పోయింది. రూ.7.48 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాం సంవత్సరం పూర్తి చేసుకోక ముందే పగిలిపోవడంతో చెక్ డ్యాం చుట్టుపక్కల రైతులు తమ పంట పొలాలు కొట్టుకపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాసిరకంగా పనులు చేయడంతో పాటు కట్ట చుట్టూ తెట్టే రౌతు కట్టకపోవడంతో భూమి కోతకు గురై ఏడు కోట్ల 48 లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్ము నీటిపాలైంది గతవారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదకు చెక్ డ్యాం పగిలి రైతుల పంట పొలాలను కోతకు గురి చేశాయి.



దీంతో తామునష్టపోయామని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కొంతం వెంకటేశ్వర్లు, మైస సారయ్య ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

వరంగల్ అదనపు కలెక్టర్ శ్రీవత్స



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్స అన్నారు. జిల్లాలోని ప్రజల సమస్యల పై సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో వాసుచెంద్రా, నర్సంపేట ఆర్డీవో కష్ణవేణి,డి ఆర్ డీ ఓ సంపత్ రావు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీవత్స మాట్లాడుతూ భూ సంబంధిత, పంచాయితీ రాజ్ శాఖలకు సంబంధించిన సమ స్యల పైన ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని అన్నారు.ఈ ప్రజావాణి మొత్తం దరఖాస్తులు 60 వచ్చాయని అన్నారు. అనంతరం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద మాట్లాడుతూ, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు జరగనున్నాయని,అందుకు లైన్ డిపార్ట్మెంట్స్ సహకరించాలని వారు అన్నారు. తల్లి పాల వారోత్సవాల ప్రయోజనాలు, నష్టాల గురించి ప్రొజెక్టర్ సహాయంతో వివరించారు.తల్లి పాల వారోత్సవాలపై విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ ను కోరారు. అన్నారు.

రోస్టర్ విధానాన్ని కొనసాగించాలి : రుపాని నరసింహులు, అలంకనిపేట

సమగ్ర శిక్ష, విద్యాశాఖ కార్యాలయం వరంగల్ నిర్వహించినటువంటి 2019 రిక్రూట్మెంట్లో ఐఈఆర్‌పి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుంటే ఈ ఫలితాలలో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు పొంది ఉన్నాను ప్రస్తుతం ఐఈఆర్‌పీ రెండు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఆ రెండు ఉద్యోగాలను రోస్టర్ విధానంలో ఓసి మహిళ అభ్యర్థి, ఎస్సీ మహిళా అభ్యర్థుల నుండి అర్హతలను ఎంపిక చేయదలిచారు అందులో కూడా ఓసి మహిళ అభ్యర్థులు ఎవరూ లేనందున ఆ స్థానంలో ఓసి జనరల్ అభ్యర్థికి అవకాశం కల్పించాలి.

సూరిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నెక్కొండ

పౌరహక్కుల దినోత్సవాన్ని మండలంలోని సూరిపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సింగారపు గీతభాస్కర్ అధ్యక్షత వహించగా ఎంపీడీవో, ఆర్ఐ నరేందర్, పంచాయతీ కార్యదర్శి, ఏపీఎం, ఏవో నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హాజరై ప్రభుత్వం నుండి దళిత సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు., కాలనీవాసులు మంగలిపెల్లి వెంకటేష్, యాసారపు వీరస్వామి, మాతంగి ఏలియా, మందుల ప్రభాకర్, పోలీసులు, వీఆర్ఏలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

వరద ప్రభావిత ప్రాంతాలల్లో బ్రిడ్జినిర్మాణం చేపట్టి రైతులను, ప్రజలను ఆదుకోవాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పెద్దపెండ్యాల,క్యాతంపల్లి గ్రామాలలో వరద నీరుతో ముంపుకు గురైన ప్రభావిత ప్రాంతాలను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వారు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో చెరువు మత్తడి వలన పెద్దపెండ్యాల నుండి క్యాతంపల్లి గ్రామాల మధ్యలో వెళ్లే వరద తీవ్రత వల్లన రోడ్డు కోతకు గురి కావడంతో,రెండు గ్రామల ప్రజలకు, రైతులకు వ్యవసాయ పొలాలకు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి, రైతులు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అతివష్టి అనావష్టి ప్రభావంతో ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడానికి కారణం తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ పరిపాలన నిర్లక్ష్యమే ఇందుకు ముఖ్య కారణమని ఎద్దేవా చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని రైతులు వరదనీరుతో వారి పంటపొలాలు తీవ్రనష్టపోతున్నారని తెలిసికూడా ఇక్కడ బ్రిడ్జి నిర్మించక పోవడం కెసిఆర్ అసమర్థ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే ముందు చూపుతో రైతులకు ఇలాంటి కష్టం ఏర్పడకుండా బ్రిడ్జి నిర్మాణం చేపడితే ఇలాంటి నష్టాలు పునరావతం కాకుండా ఉండేవని గుర్తు చేశారు.

ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా ఇక్కడ కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులను, ప్రజలను ఆదుకోవాలని కాంగ్రెస్‌పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, ధర్మసాగర్ మండలం ఎంపీటీసీలు,మండల మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బిక్షపతి, మండల సీనియర్ నాయకులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ శాఖ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు దొంగ అప్పగింత

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి పట్టణ కేంద్రంలోని పద్మశాలి వీధిలో గూడెల్లి చంద్రమౌళి అనే వ్యక్తి ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి ఓ వ్యక్తి దొంగతనానికి పాల్పడే క్రమంలో ఇంట్లో వారు అతని అలజడి విని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఆ దొంగ తప్పించుకొని పారిపోతుండగా ఇంట్లో వారు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అప్రమత్తమై దొంగలు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

వేగంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కొప్పుల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 6 డిటిఆర్‌లు కింద పడిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇటీవల విద్యుత్ శాఖ డిఈ సౌమ్య నాయక్, ఎడి దేవేందర్‌నాయక్ సందర్శించి పునరుద్ధరణ పనులు చేయాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం డిఈ సౌమ్య నాయక్ పర్యవేక్షణలో ఏఈ రాజకుమార్, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, విలేజ్ హెల్పర్స్ 6 కొత్త డీటీఆర్ లను అమర్చారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేశారు. చలివాగు ప్రాజెక్టు సమీపంలో తెగిపోయిన 11 కెవి విద్యుత్ వైర్లను పునరుద్ధరణ చేశారు. కొత్త డీటీఆర్ లు అమర్చి విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్ సిబ్బందికి స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్ తో పాటు నాయకులు, గ్రామస్తులు కతజ్ఞతలు తెలియజేశారు.

ఐఐటి విద్యార్థికి దాస్యం అభినందనలు



నవతెలంగాణ-హనుమకొండ

ప్రతిష్టాకరమైన ఐఐటీలో సీటు సాధించిన బి ఆర్ఎస్ నాయకురాలు పెండ్యాల శ్వేతా జైపాల్ రెడ్డి పెద్ద కుమారుడు రాజా ప్రణీత రెడ్డిని సోమవారం వారి ఇంటి వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ చిప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కార్పొరేటర్ బోయినపెల్లి రంజిత్ రావు ,సీనియర్ నాయకులు కోన శ్రీకర్ తదితరులు అభినందనలు తెలిపారు. విద్యార్థి చదువుకు అవసరమైన ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

జీడబ్ల్యుఎంసీలో డిప్యూటీ కమిషనర్లు, సూపరింటెండెంట్ల బదిలీలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి కాజీపేట సర్కిల్ లో డిప్యూటి కమిషనర్ విధులు నిర్వహిస్తున్న జోన ను వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం పన్నుల అధికారిగా, కాశిబుగ్గ సర్కిల్‌లో డిప్యూటి కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కాజీపేట సర్కిల్ డిప్యూటి కమిషనర్ గా, ప్రధాన కార్యాలయం లో అదనపు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌ను వర్ధన్న పేట మున్సిపల్ కమిషనర్ గా, ప్రధాన కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అనిల్ బాబు ను జగిత్యాల మున్సిపాలిటీ లో మున్సిపల్ కమిషనర్ గా,కాశీబుగ్గ సూపరిండెంట్ విధులు నిర్వర్తించిన హబీబ్ ను పెన్షన్ మెప్మా సెక్షన్‌కు,అనిసుర్ రషీద్ ను అదనపు కమిషనర్ గా ఇంచార్జి గా బదిలీ చేసి కమిషనర్ షేక్ రిజ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు.

కాజీపేటలో దొంగల బీభత్సం

90 గ్రాముల బంగారం రూ.35 వేల నగదు అపహరణ..

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట విష్ణుపురిలో ఓ ఇంట్లో దొంగతనం జరిగి 90 గ్రాముల బంగారం 35వేల రూపాయలు ఎత్తుకుపోయిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. కాజీపేట సిఐ సార్ల రాజు తెలిపిన వివరాల మేరకు కాజీపేట విష్ణుపురికి చెందిన టీఎస్ ఎన్పీడీసీఎల్ లో అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ గా విధులు నిర్వహించే కుమ్మరి విజయకుమార్ జూలై 3న రాత్రి 8 గంటలకు ఇంటికి తాళం వేసి అత్తగారింటికి వెళ్లి తిరిగి జూలై 31 సోమవారం ఇంటికి తిరిగి వచ్చి చూడగా వారి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నవని.వెంటనే బెడ్ రూమ్ లోకి వెళ్లి చూడగా బీరువా లాకర్ తెరిచి ఉండడంతో అందులో ఉన్న సుమారు 90 గ్రాముల బంగారం, 575గ్రాముల వెండి ఆభరణాలు రూ.35వేల నగదు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారని, కాజీపేట పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వడం జరిగింది అన్నారు. వెంటనే కాజీపేట ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. సుమారు 5 లక్షల 55000 విలువ గల బంగారు వెండి ఆభరణాలతో పాటు 35 వేల రూపాయల నగదు దొంగలు అపహరించుకుపోయారని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరస్తుడి అరెస్ట్

నవతెలంగాణ-హనుమకొండ

ప్రభుత్వ పనులు ఇప్పిస్తానని మోసం చేసిన సైబర్ క్రైమ్ నేరస్తుడిని సోమవారం హనుమకొండ పోలీస్ అరెస్ట్ చేశారు. హనుమకొండ ఇన్స్పెక్టర్ ఎస్. కరుణాకర్ కేసు వివరాలు తెలుపుతూ హనుమకొండ లష్కర్ బ జార్ ఏరియా కు చెందిన చింతలూరి శ్రీనివాస్ ఇంటీరియల్ షాపు నడిపిస్తుండగా ఇదే సంవత్సరం జనవరిలో ఒక గుర్తుతెలియని వ్యక్తి సీఎంఓ ఆఫీస్ నుండి కాల్ చేస్తున్నానని ఇంటీరియల్ డిజైన్స్ కావాలని చెప్పి, గవర్నమెంట్ వర్క్ కాబట్టి డిడి కట్టాలని చెప్పగా అందుకు సదరు గుర్తుతెలియని వ్యక్తి ఇచ్చిన అకౌంట్ నెంబర్ కు 20,000 వేలను డిడి కట్టినాడు. అయితే తనకు ఫోన్ చేసిన వ్యక్తికి డబ్బులు కట్టిన విషయం తెలిపి వర్క్ చూపించాలని చెప్పగా సదరు వ్యక్తి మరలా డబ్బులు వెయ్యమని ఒత్తిడి చేస్తుంటే హనుమకొండ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఖమ్మం జిల్లాకు చెందిన నెల్లిపట్ల రాకేష్ తండ్రి పేరు నాగేశ్వరరావు అనే వ్యక్తి ఇట్టి మోసానికి పాల్పడినాడని తెలుసుకొని గత కొంతకాలంగా అతని గురించి వెతుకుతుండగా సోమవారం హనుమకొండ పట్టణానికి వచ్చిన సమాచారం మేరకు అతనిని పట్టుకొని విచారించగా తాను చేసిన నేరాన్ని ఒప్పుకొని తాను జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ఈ మోసానికి పాల్పడినానని విచారణలో తెలిపాడు.తాను సీఎస్ఈ కంప్యూటర్ సైన్స్ ను చదవడం వల్లనే పరిజ్ఞానంతోనే ఇలాంటి మోసానికి పాల్పడినానని విచారణలో అనేక విషయాలు తెలిపినారు ఈ సందర్భంగా హనుమకొండ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సైబర్ మోసానికి పాల్పడిన ఏ నేరస్తుడైన తప్పకుండా న్యాయస్థానాలలో శిక్షలు పడుతాయని హెచ్చరించారు. ఈ కేసులో సరియైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్తుని పట్టుకున్న కానిస్టేబుల్ (సైబర్ క్రైమ్) ఎం కిరణ్ ను ఇన్స్పెక్టర్ అభినందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన మందల జైపాల్ రెడ్డి సోమవారం మరణించగా వారి భౌతిక కాయానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల రెడ్డి సంఘం ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ నరోత్తం రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం రచ్చ రచ్చ

ఎల్ఈడి లైట్ల నిర్వహణపై ధర్నా
మెప్మా అక్రమాలపై ఆగ్రహం
మిషన్ భగీరథ ఫెయిల్యూర్ అంటూ నిరసన
పోడియం ముందు బయట నుంచి ఆందోళన



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎల్ఈడి లైట్లు నిర్వహణ మిషన్ భగీరథ మెప్మా అక్రమాలు వరద సహాయం పంపిణీ మున్సిపల్ నిధుల వ్యవహారాలపై మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం రచ్చరచ్చగా మారింది. వివిధ పథకాలు వాటి నిర్వహణ నిధుల వినియోగంపై కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు సిపిఎం సిపిఐ కాంగ్రెస్ కాంగ్రెస్ కౌన్సిలర్లు సిపిఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్లపు సోమయ్య సిపిఐ మున్సిపల్ ఫ్లో లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, టిఆర్ఎస్ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, కాంగ్రెస్ కౌన్సిలర్ పోతరాజు, హరిసింగ్, బుక్య శ్రీనివాస్, దండబోయిన బుజ్జి వెంకన్న, జగన్, సుజాత, నీరజా రెడ్డి ధర్మన్న, బానోత్ పద్మ నిమ్మల శ్రీనివాస్ నిరసన వ్యక్తం చేశారు .పాలకమండలి పనితీరు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 173 అంశాలకు చేపట్టిన కౌన్సిల్ సమావేశం ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది తొలుత మహబూబాబాద్ మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఎల్ఈడి లైట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, సంబంధిత కాంట్రాక్టు సంస్థ బాధ్యులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కొత్త ఎల్ఈడి లైట్లు బిగించడం లేదని, అవసరమైన సామాగ్రి సమకూర్చడం లేదని సిపిఐ,సిపిఎం, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్లు, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వివిధ వార్డుల్లో కొత్త విద్యుత్ స్తంభాలు చేయడంలేదని, అవసరమైన విద్యుత్ స్తంభాల కొరకు సంబంధిత అంచనాలు తయారు చేసి పంపి నెలలు కావస్తున్న మున్సిపాలిటీ కి వచ్చే పట్టణ ప్రగతి నుండి నిధులు కేటాయించకపోవడంతో తీవ్ర జాప్యం అవుతుందని నెలలు నెలలు గడుస్తున్నాయని నిలదీశారు. మిడిల్ పోల్స్, తుప్పు పట్టిన, విరిగినకరెంట్ పోల్స్ స్థానంలోకొత్తవి టీఎస్ ఎన్పీడీసీఎల్ వారు.ఏర్పాటు చేయడం లేదని నిరసన వ్యక్తం చేశారు ఎన్పీడీసీఎల్ అధికారులు కౌన్సిలర్ల సలహాలు సూచనలు స్వీకరించడం లేదని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని విమర్శలు వ్యక్తం చేశారు.

మానుకోట లో మిషన్ భగీరథ పథకం నెంబర్ వన్ ఫెయిల్యూర్ పథకమని ఒక్క ఇంటికి కూడా నీళ్ల ఇచ్చిన పాపను పోలేదని కొత్త పైపులను వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు పథకం ప్రారంభించి నాలుగు సంవత్సరాలు అయినా అధిగతి లేదన్నారు శివారు కాలనీలకు కొత్త కాలనీలకు పైప్ లైన్ వేయడం లేదని ప్రతిపక్ష కౌన్సిలర్ల కాలనీలలో పూర్తిగా పనులు అసంపూర్తిగా వదిలేశారని అన్నారు మిషన్ భగీరథ కాంట్రాక్టర్ ఎవరు ఎన్ని నిధులు ఎవరితో ఇచ్చారు ఏంది అని ప్రశ్నించారు వరద బాధితుల కాలనీలకు అందరికీ సహాయం అందజేయలేదని కొన్ని కాలనీలకే సహాయం అందజేశారని విమర్శించారు. ప్రధానంగా మున్సిపాలిటీ అనుబంధంగాగా ఉన్న మెప్మాలో రూ.45 లక్షల అక్రమాలు జరిగాయని కొందరే నిధులు పొందారని అన్ని వార్డులకు కేటాయించలేదని విమర్శించారు. మున్సిపల్ బిల్లుల చెల్లింపులో పెట్రోల్ డీజిల్ వాహనాల వినియోగంలో కూడా కౌన్సిలర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. సభ ఆద్యంతం ఉదయం నుంచి సాయంత్రం వరకు రాచ్చ రచ్చగా వాడి వేడిగా కొనసాగింది. సభకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించగా కమిషనర్ ప్రసన్న రాణి, డిఈ ఉపేందర్, ఏఈ సురేష్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

'శంకరన్న' గ్రాఫ్ హైప్

ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు లైన్‌క్లియర్
సీఎం కేసీఆర్ తొలిజాబితాలో శంకర్‌నాయక్ పేరు
గిరిజన ఎమ్మెల్యేలలో తొలి ర్యాంకర్
సర్వేలన్నీ అధికార పార్టీకి సానుకూలం
అనునిత్యం ప్రజలతో మమేకం
రెండోసారి గెలిచిన ముగ్గురు ఎస్టీల్లో శంకరన్న
గిరిజన ఎమ్మెల్యేల్లో అగ్రస్థానం



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12 గిరిజన నియోజకవర్గాలలో రెండోసారి గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలలో ఒకరుగా ఉన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పనితీరు గ్రాఫ్‌రోజు రోజుకు పెరుగుతున్నట్లుగా సర్వేలు చెబుతున్నాయి. సీఎం కేసీఆర్ నిర్వహించిన ఎస్టీ నియోజకవర్గ సర్వేలలో మహబూబాబాద్ నియోజకవర్గం అధికార పార్టీకి అత్యంత అనుకూలంగా ఉన్నట్లు సమాచారం మహబూబాబాద్ నియోజకవర్గాన్ని గులాబీ కంచుకోటగా తీర్చిదిద్దడంలో శంకర్‌నాయక్ చేసిన కృషి కెసిఆర్ గ్రహించినట్లు సమాచారం నియోజకవర్గంలోనే నివాసం ఉంటూ ప్రతినిత్యం రోజుకు 18 గంటలు ప్రజలతో మమేకం అవుతున్న శంకర్‌నాయక్ పనితీరుపై సర్వేలు సానుకూలంగా వస్తున్నాయి ప్రధానంగా 55శాతం గిరిజనులు ఉన్న మహబూబాబాద్ నియోజకవర్గంలో గిరిజనుల నాడిని అందిపుచ్చుకున్న శంకర్ నాయక్ ప్రతినిత్యం వారి సమస్యలు పరిష్కరించడంలో తల మునకలవుతున్నారు పట్టణ ప్రాంతంలో అధికారులు ఉద్యోగులు, వ్యాపారులు మైదాన ప్రాంతంలో వ్యవసాయ గిరిజనులు ఏజెన్సీలో ఆదివాసి గిరిజనులు అన్ని ప్రాంతాల్లో బీసీలు ఓసీలను సమన్వయం చేస్తూ మరొ పక్కా దళితులను ప్రత్యేక చూపు చూస్తూ అన్ని వర్గాల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం శంకర్ నాయక్ ప్రతినిత్యం పాటుపడుతున్నారు ఇదే క్రమంలో రాబోయే ఎన్నికల్లో మూడోసారి పోటీ చేయడానికి శంకర్ నాయక్ వర్గీయులు ఉత్సాహంగా ఉన్నారు సీఎం కేసీఆర్ శ్రావణమాసం తొలి వారంలో ప్రకటించే తొలి జాబితాలో మానుకోట ఎమ్మెల్యే శంకర్ నాయక్ పేరు ఖరారు అయినట్లుగా ప్రచారం జరుగుతుంది దీనికి అనేకకారణాలు ఉన్నాయి.వివిధ సర్వేలు సమీకరణాలు తెలంగాణ ఉద్యమ నేపథ్యం నాటి తెలంగాణ పరిస్థితులు నేడు తెలంగాణలో ఉన్న పరిస్థితులు, పార్టీ ప్రతిష్ట, పనితీరు ప్రజలకు అందుబాటులో ఉండే విధానం అన్నిరకాలుగా చూసిన శంకర్‌నాయక్‌కు సర్వేలు అనుకూలంగా వస్తున్నాయి.

ఎస్టి నియోజకవర్గాల్లో శంకర్ నాయక్ అగ్రగామి

తెలంగాణలోని 12 ఎస్టి నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల పనితీరులో శంకర్ నాయక్ పనితీరు అగ్రస్థానంలోఉన్నట్లుగా తెలుస్తుంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018లో రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి ఈ రెండు ఎన్నికలలో టిఆర్ఎస్ నుంచి పోటీచేసిన అభ్యర్థులు ముగ్గురు గెలవగా అందులో శంకర్‌నాయక్ ఒకరు ఈ ముగ్గురిలో కూడా శంకర్ నాయక్ అని తీరు ప్రథమ స్థానంలో ఉన్నట్లుగా తెలుస్తుంది. సీఎం కేసీఆర్ ప్రకటించే తొలి జాబితాలో కనీసం 60-70 స్థానాల ఎమ్మెల్యేల అభ్యర్థులు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది ఇందులో కనీసం ఆరుగురు ఎస్టి ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఆరుగురిలో రెండుసార్లు గెలిచినఎమ్మెల్యేలు ముగ్గురే ఉన్నారు.ఆ ముగ్గురికి తొలిజాబితాలోనే సీటు ఖరారైనట్లు ప్రచారం జరుగుతుంది.ఆ ముగ్గురిలో శంకర్‌నాయక్ పనితీరు ప్రథమస్థానంలో ఉందని చెప్పగానే తెలుస్తుంది

ఎస్టి నియోజకవర్గాల పరిస్థితి ఇది ...

తెలంగాణ రాష్ట్రంలో 12 అసెంబ్లీ ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నాయి అందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ డోర్నకల్ ములుగు ఉన్నాయి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇల్లెందు భద్రాచలం పినపాక వైరా అశ్వరావుపేట ఉన్నాయి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బోదు, ఖానాపూర్, ఆసిఫాబాద్ ఉన్నాయి నల్గొండ జిల్లాలో దేవరకొండ ఉంది ఇందులో 2014లో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన అభ్యర్థులలో మహబూబాబాద్ నుంచి శంకర్ నాయక్ ఖానాపూర్ నుంచి రేఖా నాయక్ బోద్ నుంచి రాథోడ్ బాబురావు ఆసిఫాబాద్ నుంచి కోవా లక్ష్మి నలుగురు మాత్రమే గెలుపొందారు రెండోసారి 2018 ఎన్నికల్లో 12 ఎస్టి నియోజకవర్గాలలో రెండోసారి గెలిచిన వారిలో మహబూబాబాద్ నుంచి బానోత్ శంకర్ నాయక్ ఖానాపూర్ నుంచి రేఖా నాయక్ బోదు నుంచి రాథోడ్ బాబురావు మాత్రమే ఉన్నారు ఇకపోతే దేవరకొండ నియోజకవర్గం లో 2014లో సిపిఐ నుంచి రవీంద్ర నాయక్ గెలిచి టిఆర్ఎస్ లో చేరి 2018లో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు ఇల్లందు నుంచి 2014లో కోరం కనకయ్య కాంగ్రెస్ గెలిచి టిఆర్ఎస్ లో చేరి ప్రస్తుతం మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరారు అదే ఇల్లందు నుండి 2018లో హరిప్రియ నాయక్ కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలుపొంది టిఆర్ఎస్ లో చేరారు భద్రాచలం నియోజకవర్గం లో 2014 సిపిఎం నుంచి సున్నం రాజయ్య గెలుపొందిగా 2018లో పోదాం వీరయ్య కాంగ్రెస్ నుంచి గెలుపొందారు పినపాక నుంచి 2014 2018లో కాంగ్రెస్ నుంచి రేగా కాంతారావు పోటీ చేసి గెలుపొంది ప్రస్తుతం టీఆర్ఎస్ లో చేరారు వైరా నుంచి 2014 వైసీపీ నుంచి మదన్ లాల్ గెల్పొందిగా 2018లో కాంగ్రెస్ నుంచి రాములు నాయక్ గెలుపొంది టిఆర్ఎస్ లో చేరారు అశ్వరావుపేట నుంచి 2014లో కాంగ్రెస్ నుంచి తాటి వెంకటేశ్వర్లు గెలుపొందగా 2018లో టిడిపి నుంచి మచ్చ నాగేశ్వరావు గెలిచి టిఆర్ఎస్ లో చేరారు డోర్నకల్ నియోజకవర్గం నుంచి 2014లో కాంగ్రెస్ నుంచి రెడ్యా నాయనా గెలిచి టిఆర్ఎస్ లో చేరారు 2018లో టిఆర్ఎస్ నుంచి రెడ్యానాయక పోటీ చేసి గెలుపొందారు మహబూబాబాద్ నుంచి 2014 2018లో టిఆర్ఎస్ నుంచి శంకరన్న పోటీ చేసి రెండుసార్లు గెలుపొందారు ములుగులో 2014 18 లో సీతక్క పోటీ చేసి కాంగ్రెస్ నుంచి గెలుపొందారు బోదు నుంచి 2014 2018లో టిఆర్ఎస్ నుండి రాథోడ్ బాబురావు పోటీ చేసి రెండుసార్లు గెలుపొందారు ఖానాపూర్ నుంచి రేఖా నాయక్ టిఆర్ఎస్ నుంచి 2014 2018 నుంచి పోటీ చేసి రెండుసార్లు గెలుపొందారు ఆసిఫాబాద్ నుంచి 2014లో టిఆర్ఎస్ నుంచి కోవా లక్ష్మి పోటీ చేసి గెలుపొందారు 2018లో ఆత్రం సక్కు కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలిచి టిఆర్ఎస్ లో చేరారు

రెండుసార్లు టిఆర్ఎస్ నుంచి గెలిచింది ముగ్గురే

తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు టిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన ఎమ్మెల్యేలు ముగ్గురు మాత్రమే ఉన్నారు. అందులో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఖానాపూర్ నుంచి రేఖానాయక్, బోదు నుంచి రాథోడ్ బాబురావు ఉన్నారు. తెలంగాణలో 12 ఎస్టి నియోజకవర్గాలు ఉండగా అందులో 10 నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ సిట్టింగ్‌లు ఉన్నారు ములుగు నుంచి సీతక్క భద్రాచలం నుంచి పోదాం వీరయ్య తప్పమిగిలిన అందరూ టిఆర్ఎస్ లోనే ఉన్నారు ఈ పదిమంది ఎమ్మెల్యేలలో శంకర్‌నాయక్ పనితీరు ప్రథమ స్థానంలో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఈ సర్వేల ఆధారంగా మానుకోట నుంచి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లైన్ క్లియర్ అయ్యి టికెట్ ఖరారు అయినట్లుగా తొలి జాబితాలో పేరు వస్తుందని ప్రచారం జరుగుతుంది.

ఆదివాసీలకు అండగా ఏజెన్సీలో ఎమ్మెల్యే

కాలినడకన అడవిలో పర్యటన
ట్రాక్టర్‌పై వాగులు వంకలు దాటుకుంటూ
ఆదివాసీలను అక్కున చేర్చుకున్న ఎమ్మెల్యే
రూ.50వేల నిత్యావసర సరుకులు పంపిణీ
రూ.10 లక్షల సిడిఎఫ్‌తో సిసిరోడ్డు మంజూరు
డబుల్ గృహాలు, వాగుపై బ్రిడ్జికి హామీ



నవతెలంగాణ-మహబూబాబాద్ / గూడూరు

ఎటు చూసినా అడివి... మోకాలి లోతు బురదలో రోడ్లు.. నడుము లోతు నీళ్లలో వాగులు.. అజ్ఞాత నక్సల్స్ కు ఆవాసం ... అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతం... వన్య ప్రాణులకు ఆవాసమైన అడవి ... అభివృద్ధి కిరణాలు సోకని మన్యం.. దారికి అడ్డంగా విష పురుగులు.. వన్య మగాల నివాసం .. ఆధునిక నాగరికతకు అందని ప్రాంతం... సెల్ఫోన్ సిగ్నల్స్ అందని కొండలు... చుట్టూ ఎత్తైన గుట్టలు... ఆ ప్రాంతం పేరే దొరవారి తిమ్మాపురం ఆ గ్రామం మానుకోటకు 70 కిలో మీటర్ల దూరం ఎప్పుడు ఏ ప్రజా ప్రతినిధి ఆ ఊరిని సందర్శించిన దాఖలాలు లేవు గతవారం రోజులుగా కురిసిన వర్షాలకు ఆ గ్రామానికి 10 రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి అక్కడి పరిస్థితి ఏమిటో ఆధునిక నాగరికత ప్రపంచానికి తెలియదు జిల్లా యంత్రాంగానికి అసలు సమాచారమే లేదు ఆ గ్రామంలో ఉన్నది కేవలం 25 గుడిసెలు మాత్రమే వారికి అక్షరాస్యత అంటే ఏమిటో తెలియదు పూర్తిగ అటవీ ఉత్పత్తులపైనే ఆధారపడి జీవించే బతుకులు అలాంటి గ్రామాన్ని అటవీ ప్రాంతాన్ని సోమవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పోలీసుల సహకారం లేకుండా కేవలం తన గన్మెన్ల సహకారంతో సందర్శించారు కొంత దూరం ద్విచక్ర వాహనంపై మరికొంత దూరం వాగులు వంకలు ట్రాక్టర్పై దాటుకుంటూ మరి కొంత దూరం నడుచుకుంటూ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేరుకున్నారు. అక్కడి ఆదివాసి గిరిజన ప్రజల జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక అభివృద్ధికి అందని దూరంలో చరిత్రలో ఏ పాలకుడు సందర్శించిన ఆ గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించి వారిని పరామర్శించి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు వీరికి సరిహద్దు గ్రామాలతో సంబంధాలు ఉండాలంటే దాదాపు 10 కిలోమీటర్ల పరిధి.

గూడెంలో ఉన్న వ్యక్తికి ఏ కష్టం వచ్చిన ఆరోగ్య సమస్య వచ్చినా ఎదన్న ప్రమాదం జరిగిన అక్కడకుపోయేలోపే ప్రాణాలు పోతాయి. ఈ గూడెంలో నివసించే వారికి బయటి ప్రజలు పెళ్లి సంబంధాల కు కూడా ముందుకు రారంటే పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటుందో ఆలోచించాలి.

అలాంటి కోయ గుడానికి పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే శంకర్ నాయక్ అష్ట కష్టాలు పడి ఉదయము తన ప్రయాణాన్ని మొదలు పెడితే అక్కడికి చేరుకునే లోపు మధ్యాహ్నం దాటింది. వారి అభిప్రాయాలు పంచుకొనీ ఇంటింటికీ తిరిగి వారి జీవన శైలిని పరిశీలించి వారితో కలిసి నేలపై కూర్చొని భోజనం చేశారు. ఒక వద్ధురాలికి అన్నం తినిపించి అందరి మనసును దోచుకున్నారు.

గూడెంవాసుల కష్టనష్టాలు విన్నారు. వరదల వల్ల ఇబ్బంది పడుతున్న వారికి తక్షణంగా రూ.50 వేలు నిత్యావసర వస్తువులకు ఆర్థిక సహాయం చేశారు. ప్రతి ఒక్కరికీ ఇండ్లు ,సీఎం కెసిఆర్ దష్టికి సమస్యను తీసుకెళ్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేసి రోడ్లు వేపించి గూడెం వాసుల కష్టాలు తీరుస్తానని, తన సీడీ ఎఫ్ 10 లక్షల నిధులను సీసీ రోడ్డుకి సాంక్షన్ చేయడం జరిగింది.

తమ మారుమూల గిరిజన గూడెంకి కొండలు, కొనలు, వాగు, వంకలు చెట్లు పుట్టలు ఇలా అన్ని కష్టాలను ఎదుర్కొని రావడం సంతోషమనీ, చరిత్రలో ఏ పాలకులు, ఏ ఎమ్మెల్యే రాని మా దొరవారి గూడెం కి వచ్చిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నిజమైన దొరవారు అంటే ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అనీఆయన పేరును మాగూడెంలో చిరస్థాయిగా గుర్తు పెట్టుకుంటామని హర్షంవ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట జెడ్పి కో-ఆప్షన్ ఖాసీం, ఎంపిపి సుజాత మోతిలాల్, లక్ష్మణ్ రావు, మన్మోహన్ రెడ్డి, రాజు, కత్తి వెంకన్న ఉన్నారు.



ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలి

సమీక్షలో జిల్లా కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఇంకా వర్షాల ప్రభావం ఉన్నందున రానున్న రెండు మూడు నెలలు భారీ వర్షాలకు అధికారులు జరిగే నష్టాలను ఊహించగలిగి ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులతో అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల ప్రత్యేక అధికారులతో మండలాల అధికారులతో ఈనెల 25, 26వ తేదీలలో రెండు రోజులు భారీ వర్షాల వల్ల వాగులలో విపరీతమైన వరద ప్రాంతాలలో బందాలుగా పనిచేసి ఆస్తి , ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి జాగ్రత్తలు తీసుకున్నందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా మున్ముందు రానున్న రెండు నెలలు వర్షాల ప్రభావం ఉన్నందున లినష్టాన్ని ముందుగానే ఊహించి ప్రమాద నివారణకులి చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక తో పనిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్తగూడ గంగారం మండలాల్లో వాగుల ఉధతికి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడగా తన ప్రాణాలను తెగించి ధైర్య సాహసాలతో విద్యుత్ సరఫరాను సరిచేసి పనిచేసిన పోగులపల్లి గ్రామానికి చెందిన బానోతు శ్రీకాంత్, వరదల్లో చిక్కుకున్న వారిని తన ప్రాణాలు లెక్కచేయకుండా ధైర్య సాహసాలతో ప్రజలను కాపాడిన సీతంపేట గ్రామానికి చెందిన యుగేందర్ రైతు లక్ష్మారెడ్డిలను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా దామర కుంటలో భారీ వర్షాలకు చిక్కుకున్న 25 కుటుంబాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో సాహసోపేతమైన ప్రతిభను కనబరిచిన కాగితపు శ్రీకాంత్ డి శంకర్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అధికారులు విపత్తు కలిగిన పరిస్థితులలో మండల కేంద్రాలలో ఉంటూ సిబ్బందితో పనిచేపించడానికి ప్రజలకు ఇటువంటి పరిస్థితులలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో అటువంటి ప్రణాళికలను రూపొందించి కింది స్థాయి అధికారులకు అందుకు సంబంధించిన సమాచారాన్ని, వివరాలను ముందుగానే సేకరించి ఆ పనిని ఆచరణలో పెట్టాలని అన్నారు. జిల్లాలో వరదలకు కొట్టుకుపోయిన రోడ్లను కల్వర్టులను బ్రిడ్జిలను అతి దుర్భరంగా ఉన్న వాటి వివరాలను గుర్తించి ఇవ్వాలని అధికారులతో అన్నారు నేషనల్ హైవేస్ స్టేట్ హైవేస్ రైల్వే ట్రాక్ దగ్గ రలో పెద్ద ట్యాంకులు ఎన్ని ఉన్నాయో వాటి వివరాలను తెలుపాలన్నారు.

మండలాల వారిగా యూత్ క్లబ్స్ ఎన్జీవోల వివరాలను ఇవ్వాలని అన్నారు. కమ్యూనికేషన్ సిస్టం ఇన్సాలేషన్లో బిఎస్ఎన్ఎల్ టవర్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో తెలపాలన్నారు. మత్స్య శాఖ వారు గ్రామాల వారిగా ఎవరెవరి వద్ద తిప్పలు ఉన్నా యో వాటి వివరాలను తెలుపాలని అన్నారు. ప్రాణాలకు తెగించి ఇతరుల ప్రాణాలు, ఆస్తిని కాపాడడం అనేది ఒక గొప్ప సాహసమని వారి సాహసాలను గుర్తించి వారిని సన్మానించుకోవడం వారికి సముచిత గౌరవం అందించినట్టు అవుతుందని మరొకసారివారు చేసిన సాహసాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈఓ రమాదేవి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్ మున్సిపల్ కమిషనర్ కే ప్రసన్నారాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించాలి : వీహెచ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వర్షాలతో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని పిసిసి మాజీ అధ్యక్షులు మాజీ ఎంపి హనుమంత రావు, హన్మ కొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. నగరం జలమయిన సమయంలో హన్మకొండ వేయిస్తంబాల గుడి వెనకాల నివసిస్తున్న వి.ప్రేమ్‌సాగర్ కరంట్ షాక్ తో మృతి చెందిగా వారి కుటుంబాన్ని వీహెచ్, నాయినిలు పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనంతరం పోతన నగర్ వరద ముంపుకు గురైన ప్రాంతాన్ని సందర్శి బాధితులకు భరోసా ఇవ్వడం జరిగింది అలాగే మత్తడి పడ్డ భద్రకాళి చెరువును సందర్శించి , వడ్డేపల్లి 100 ఫీట్ రోడ్, నయీం నగర్ బ్రిడ్జి ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రేమ్‌సాగర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని వారికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ భరోసా ఇవ్వడం జరిగింది. కరంట్ వైరు తగిలి కరంట్ షాక్ తో చనిపోయిన ప్రేంసాగర్ మతికి పూర్తి బాధ్యత ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వహించాలి. ప్రభుత్వం తరపున కూడా చనిపోయిన కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయకుండా, వరదల పై కనీస అంచనా లేకుండా, వడ్డేపల్లి, భద్రకాళి చెరువుల పై నిఘా లేకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల, నేడు నగరంలో ఉన్న చెరువుల కట్టలు తెగి, నీళ్లన్ని కాలనీల్లోకి, ఇళ్లల్లోకి చేరుతున్నాయి. భారీ వర్షాలు ఉన్నాయంటూ వాతావరణ శాఖ మూడు రోజులు ముందుగానే ముందస్తుగా హెచ్చరించినా ఎం.ఎల్.ఏ. అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈరోజు నగర ప్రజలకు ఈ దుస్థితి పట్టింది.నేడు వరంగల్ ప్రజలు నీట మునిగి ఆర్థికంగా నష్టపోయి తినడానికి తిండి, తాగడానికి నీళ్ల లేక అవస్థలు పడుతున్నారు. వరద బాధితులకు కనీసం నిత్యావసర సరుకులు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఆవేదన వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఆల్ ఇండియా ఎస్ సి డిపార్టుమెంటు కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకుడు మహమ్మద్ సమద్, డివిజన్ అధ్యక్షులు ఎస్. కుమార్ యాదవ్, సైండ్ల శ్రీకాంత్, గన్నారపు సంగీత్, మంద రాకేశ్, జి. శివ ప్రసాద్, బొంత సారంగం, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఎమ్మెల్యే పర్యటన

దొరవారి తిమ్మాపూర్ ఏజెన్సీ గ్రామంలో కాలినడక, ట్రాక్టర్ సహాయంతో సాగిన ప్రయాణం



నవతెలంగాణ -గూడూరు

మండలంలోని కనీసం రోడ్డుసౌకర్యం లేని ఏజెన్సీ గ్రామమైన దొరవారి తిమ్మాపూర్ ఏజెన్సీ ఆదివాసి గుడాన్ని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సోమవారం సందర్శించారు. మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ అత్యంత మారుమూల ఏజెన్సీగ్రామమైన దొరవారి తిమ్మాపురం గ్రామానికి ఉట్ల,కార్లయి గ్రామాల మీదుగా దొరవారి తిమ్మాపురం గ్రామానికి చేరుకోవడానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ సాహసం చేశారు. సుమారు నాలుగు కిలోమీటర్ల మీద కాలి నడకదార వెళ్లిన శంకర్‌నాయక్ తదుపరి వాగులు దాటేందుకు టాక్టర్ స్వయంగా నడుపుతూ దొరవారి తిమ్మాపురానికి చేరుకుని అక్కడి గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్షణమే దొరవారి తిమ్మాపురంలో పేర్కొన్న సమస్యలను పరిష్కరిస్తానని, రోడ్డు సౌకర్యం, వాగులపై బ్రిడ్జి నిర్మాణం కోసం జరగనున్న అసెంబ్లీలో ప్రస్తా విస్తానని, త్రీఫేస్ కరెంటు అందేలా కృషి చేస్తానన్నారు గిరిజనుల అవసరం నిమిత్తం తక్షణమే సిసి రోడ్డు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రజలను గుర్తించి పోడు భూములకు పట్టాలి ఇచ్చిన ఘనత, ఈ అటవీ ప్రాంతంలో ఉన్న గుడానికి కూడా మిషన్ భగీరథ ద్వారా నీళ్ల అందిస్తున్న ఘనత కెసిఆర్‌దే అన్నారు. ఏ సమస్య వచ్చినా స్వయంగా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ , సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, తహశీల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాఠశాలల అభివృద్ధికి 'శాలసిద్ధి'

క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని 31 స్కూళ్లు ఎంపిక

46 అంశాలపై పరిశీలన

ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ - ములుగు

విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, ప్రమాణాలు, ఇతర సమస్యలు.. ఒక్కో పాఠశాల స్వరూపం తెలుసుకునేందుకు చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో శాల సిద్ధి వెబ్సైట్ను ప్రారంభించిందని కార్యక్రమం కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. పాఠశాల లకు సంబంధించిన అన్ని వివరాలను అధికారులు ఒక్క క్లిక్తో తెలుసుకునేందుకు వెబ్సైట్ను వినియోగించుకోనున్నారు. గతంలో పాఠశాలలు పునఃప్రారంభం కాగానే ఉపాధ్యాయుల సహకారంతో ఏడు కేటగిరీల్లో 46 రకాల అంశాలపై సమాచారాన్ని ప్రభుత్వ అధికారులకు పంపే వారనీ కొన్నేళ్లుగా ఏటా పాఠశాలల నమోదు ప్రక్రియ చేపడుతున్నా ఆశించిన స్థాయిలో పూర్తి సమాచారం రావడంలేదన్నారు. వివరాలు పూర్తి చేయడంలో ఉపాధ్యాయులు జాప్యం చేస్తున్నారనీ దీంతో ఈ విద్యా సంవత్సరం వెబ్సైట్లో కొన్ని మార్పులతో వందశాతం నమోదు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేసిందనీ, పైలట్ ప్రాజెక్టుగా జిల్లా నుంచి 31 పాఠశాలలను ఎంపిక చేసిందనీ,కాగా దీని కోసం ఇప్పటికే ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి శిక్షణ ఇచ్చారన్నారు. జిల్లాస్థాయిలో రెండు రోజుల పాటు గౌట్ హై స్కూల్ ములుగు పాఠశాలలో 31 మంది హెచ్ఎంలు, 42 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభం అయ్యిందని అన్నారు.

శాల సిద్ధి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

పాఠశాలల సమగ్రా భివద్ధికి శాలసిద్ధి దోహదపడే కార్య క్రమం. ఎంపికైన పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయు లు నిజమైన సమాచారాన్ని ఇవ్వాల్సి ఉంటుందనీ, హెచ్ఎంలు సరైన అవగాహనతో ఉంటూ శాలసిద్ధిని పకడ్బం దీగా నిర్వహించాలనీ ఈ కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు పాలుపంచుకొని భాగస్వాములు కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి రిసోర్స్ పర్సన్లు తిరుపతి, రవీందర్, భాస్కర్, వివిధ పాఠశాలల నుండి వచ్చినటువంటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2023 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు అగస్టు 3 వరకు దరఖాస్తుల స్వీకరణ : డీఈఓ

ములుగు జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, టిఆర్ఈఐఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుండి 2023 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కొరకు రెండు సెట్లు దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ అధికారి, ములుగు కార్యాలయంలో ఆగస్ట్ 3 లోగా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని సోమవారం కోరారు. ఈ అవకాశాన్ని ములుగు జిల్లాలోని అర్హత గల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

కండ్ల కలక వైరస్ తో ఆందోళన పడొద్దు

కంటి వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సూచించారు.ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి కంటి వైద్య నిపుణులు సమన్వయంతో జిల్లాలోని డిప్యూటీ డిఎంహెచ్వో లకు, ప్రోగ్రాం ఆఫీసర్స్ కి, పల్లె దవఖాన మెడికల్ ఆఫీసర్స్ కు, సూపర్వైజర్ సిబ్బందికి, జూమ్ సమావేశం సోమవారం నిర్వహించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం,కండ్ల కలక నివారణ గురించి వివరించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వైద్యాధికారులు వైద్య సిబ్బంది అందరూ నిర్దేశించిన ప్రకారము వరద ప్రభావిత ప్రాంతాలలో, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, కొండాయి ఉపకేంద్ర మందు, దొడ్ల గ్రామం, మల్యాల గ్రామం,దొడ్ల కొత్తూరు గ్రామంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శిబిరాలకు సంబంధించి మందులు ఎప్పటికప్పుడు నిలువలు సమకూర్చుకోవాలని, అత్యవసర మందులు జిల్లాలోని స్టోర్స్ నుండి తెప్పించుకోవాలని ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని,రోజు దోమల నివారణ కోర్కై ఫాగింగ్ జరపాలని, వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ,పారిశుధ్య పనులు నిర్వహించాలని, చెత్తాచెదారము ఎప్పటికప్పుడు తొలగించాలని,రక్షిత మంచినీటిని సరఫరా అయ్యే విధంగా చూడాలని, 24 గంటలు మందుల సరఫరా కొనసాగాలని,దొడ్ల బ్రిడ్జి వద్ద ఒక అంబులెన్స్ అత్యవసర సమయంలో రోగులను తరలించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్ రెడ్డి కంటి వైద్య నిపుణులు కండ్ల కలక వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారనోపాయల గురించి వివరించారు.కండ్ల కలక బ్యాక్టీరియా, వైరస్, కెమికల్స్ వలన వస్తుందని, మామూలుగా బ్యాక్టీరియా ద్వారా సంక్రమించిన కండ్ల కలక వారం రోజుల్లో తగ్గిపోతుందని, కానీ వైరస్ వలన సంక్రమించినది మూడు వారాల వరకు ఉంటుందని, తెలిపారు.దీని యొక్క లక్షణాలు .కన్ను ఎర్రగా మారడం, కంటి నుండి నీరు కారడం,కంటి రెప్పలు వాపు లేదా ఉబ్బిపోవడం,నిద్ర పోయినప్పుడు కంటి రెప్పలు అంటుకపోవడం ,కంటినొప్పి, దురద, కంటి నుండి ఊసులు రావడం ఉంటుందని తెలిపారు.దీనికి చికిత్స అంటిబయాటిక్ ఐ డ్రాప్స్ ఉపయోగిస్తే సరిపోతుందని తెలిపారు. రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ,కళ్ళు మంచినీటితో శుభ్రపరుస్తూ ఉంటే అరికట్టవచ్చున్నారు. పరిస్థితి తీవ్రతను బట్టి దగ్గరలో ఉన్న కంటి వైద్యున్ని సంప్రదించాలని తెలిపారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



వరద ప్రవాహ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం పరిశీలించారు. ముందుగా ఏటూర్ నగరం మండలంలోని దొడ్ల ,కొండాయి, మల్యాల గ్రామాలను సందర్శించారు. ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు, సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా కండ్లకలక వ్యాపిస్తున్నందున ప్రజలకు పలు సూచనలు చేయాలన్నారు. వైద్యులు ఎప్పటికప్పుడు ప్రజలకు వ్యాధులను గుర్తించి మెరుగైన వైద్యం అందించాలని వీలైతే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఆయా శాఖలకు చెందిన అధికారులను లోతట్టు ప్రాంతాల్లోనే ఉండాలని ఇక్కడే వండుకొని తినాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు భయపడవద్దని అన్ని విధాలుగా మీకు సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని ఎలిసెట్టి పెళ్లి గ్రామాన్ని సందర్శించి అక్కడి ప్రజలకు సూచన సలహాలు చేశారు. అక్కడ కూడా అధికారులు స్థానికంగా ఉండాలని ఆదేశించారు శానిటేషన్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలన్నారు. తాగునీరు, విద్యుత్ సదుపాయాలను కల్పించాలన్నారు.

జిల్లాలో భారీ వర్షాలకు అపార నష్టం

17 మంది మృతి, 642 పశువులు మృత్యువాత

45 గృహాలు నేలమట్టం,258 గహాలు పాక్షిక నష్టం

85 బ్రిడ్జిలు, రోడ్లు ధ్వంసం, 10 చెరువులకు గండ్లు

7767 ఎకరాల పంట నష్టం





నవతెలంగాణ- ములుగు

జిల్లాలో గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని వివిధ గ్రామాలు అతలాకుతలం కావడంతోపాటు అపార నష్టం జరిగింది.భారీ వర్షాలతో వాగులు వంకలు ఉప్పొంగి వరదల్లో 17 మంది మత్యువాత పడ్డారు. 642 వివిధ రకాల పశువులు మతిచెందగా 45 ఇల్లు పూర్తిగా కూలిపోగా 258 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. జిల్లాలో 85 బిడ్జిలు, రోడ్లు దెబ్బతిని కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.10 చెరువులకు గండ్లు పడి ఆ చెరువుల ఆయకట్టు రైతులను నిరాశ మిగిల్చాయి. భారీ వరదలతో జిల్లాలో 4794 మంది రైతులకు చెందిన 7767 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. జిల్లాలో 2061 మంది రైతులకు చెందిన 3135 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 1875 మంది రైతులు చెందిన 320 ఎకరాల్లో పత్తి పంట, ఒక రైతు చెందిన ఐదు ఎకరాల మామిడి తోట, ఒక రైతుకు చెందిన ఒక ఎకరం బొప్పాయి తోట, ఐదు మంది రైతులకు చెందిన 32 ఎకరాల ఆయిల్ ఫామ్, 51 మందికి చెందిన 124 ఎకరాల మిర్చి నారు నష్టపోయారు. అదేవిధంగా 800 రైతుల చెందిన 1450 ఎకరాల్లో ఇసుక మేటలు పెట్టి పంట దెబ్బతింది. ఇంకా జిల్లా వరద ముంపు గ్రామాల్లో పారిశుద్ధ పనులు, వైద్య శిబిరాలు, బాధితులకు నిత్యసరవస్తుల పంపిణీ చేపడుతున్నారు. సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి కేపీ గౌస్ హైదర్ వెంకటాపూర్ మండలంలో మారేడు గుండా చెరువు గండి పడి వేలాది ఎకరాల పంట నష్టం జరగగా స్థానిక ఏవో కళ్యాణ, ఏఈఓ లతో కలిసి నష్టపోయిన పంటను పరిశీలించి నమోదు చేశారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్ఘన్పూర్



పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరమని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం ఉమ్మడి మండల పరిధిలో నియోజక వర్గ కేంద్రంలో 60మంది లబ్దిదారులకు రూ. 60లక్షల 7888 విలువైన చెక్కులను అందించారు. ముందుగా దళిత బంధు మొదటి విడత లబ్దిదారులు, తదుపరి ఆశావహులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు రెక్కాడితే గాని డొక్కాడని పేదలు తమ ఆడబిడ్డల పెళ్లి కోసం అప్పులు చేసి, ఆ అప్పులకు మిత్తిలు కట్టి అనేక ఇబ్బందులు పడే వారన్నారు. ఈ ప్రపంచంలో గొప్ప దేశాలైన అమెరికా, చైనా, రష్యా లో కానీ భారత దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల ఇంటి మేనమామగా మారి ఆడబిడ్డ పెళ్లికి రూ1,00,116 కానుకగా అందిస్తున్నారన్నారు. గతంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియకుండా ఉండే పరిస్థితి ఉండేదని, నేడు 24 గంటలు విద్యుత్తు, పుష్కలంగా నీరు ఉందని కొనియాడారు. పేదలకు, వద్దులకు వితంతువులకు ఆసరా పింఛన్లు, మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు కెసిఆర్ అమలు చేస్తున్నారన్నారని, ఇటీవలే దివ్యాంగులకు రూ. 4016 అందిస్తున్నారని అన్నారు. దళిత బంధు లో కొత్త నిబంధనలతో అన్ని వర్గాల వారికి, 25 కుటుంబాలకు ఒక్క యూనిట్ అందనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కెసిఆర్ ను, బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని, మూడో సారి ప్రభు త్వం వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, నియోజక వర్గ కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, ఎర్రోళ్ల కుమార్, తహశీల్దార్ పూల్ సింగ్, ఆర్ఐ అర్జున్, సర్పంచ్ సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, వైఎస్ ఎంపీపీ చల్లా సుధీర్రెడ్డి వారాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని మొన్నహడ్ గల రా రైస్ మిల్లును సోమవారం జిల్లా కలెక్టర్సి హెచ్ శివలింగయ్య తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2022-23కు సంబంధించి దిగుమతి అయిన దాన్యం వివరాలు పరిశీలించి ,సి.యం.ఆర్ బియ్యం రోజు వారి టార్గెట్ ప్రకారం ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. లేదంటే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట డిసిఎస్ఓ యం రోజా రాణి,డియం సివిల్ సప్లై సంధ్య రాణి, శ్రీనివాస్, దేవా, డి.టి పౌరసరఫరాల శాఖ అధికారులు తహసిల్దార్ రవీందర్ రెడ్డి ,మిల్లర్లు సత్యనారాయణ, కిరణ్ రెడ్డి,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఇల్లు కూలే.... గుండె ఆగే



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

వరద తాకిడి ఇల్లు కూలిపోగా ఆ ఇంటిని చూసిన బాధితుడి గుండె ఆగిపోయింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన కోగిల బాబు(45) గుండెపోటుతో సోమ వారం మతి చెందాడు. కుటుం బ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం. కొండాయి గ్రామంలో నివాసం ఉం టున్న కోగిల బాబు ఈనెల 27న వరదలు వస్తున్నాయని ఏటూరునాగారంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. సోమవారం కొండాయి గ్రామానికి చెరుకోగా అప్పటికే ఇల్లు నేలమట్టమై ఉంది. ఆ ఇంటిని చూసిన బాబు కుప్పకూలి పోయాడు. గుండెలో నొప్పిగా ఉందని చెబుతూ సొమ్మసిల్లడంతో కొండాయిలోని ఆర్ఎంపీకి చూపించగా గుండెపోటు వచ్చిందని, వెంటనే ఏటూరునాగారం తీసుకెళ్లాలని చెప్పారు. హుటాహుటిన గ్రామస్తులంతా కలిసి కొండాయి వరకు జంపన్నవాగు పడవలో దాటించి ఏటూరునాగారం తీసుకెళుతుండగానే దొడ్ల గ్రామంలో మృతి చెందాడు. దీంతో తన కుమార్తె కొత్తూరులో ఉండడంతో అక్కడికి తరలించారు. బాబు భార్య నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మతి చెందింది. వరద ముంపుతోనే తన తండ్రి ప్రాణాలు పోయాయని కుమార్తె సరస్వతి వాపోయారు. అతనికి ఇద్దరు కుమారులున్నారని, కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



గిరిజనులకు పెరటి కూరగాయ విత్తనాల పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని వాగోడ్డుగూడెం గ్రామంలో 75 గిరిజన కుటుంబాలకు సేంద్రీయ వ్యవసాయంతో పండించిన వివిధ రకాల కూరగాయల విత్తనాల ప్యాకెట్స్ పంపిణీ చేసినట్లు వనవాసీ కల్యాణ పరిషత్ యూత్ కో ఆర్డినేటర్ చైలం వేణు, గట్టిపల్లి అర్జున్ తెలిపారు. సోమవారం గ్రామంలో గిరిజనులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులకు ఆరోగ్యం పట్ల సేంద్రీయ వ్యవసాయంతో పండించిన కూరగాయలు ఆహార పంటల వాడకంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సాయిబాబు, చౌలం నవీన్ లు పాల్గొన్నారు.



ముందస్తు చర్యలు చేపట్టడంలో పాలకులు విఫలం

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకష్ణ

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు ఉన్నాయని తెలిసినప్పటికీ ముందస్తు చర్యలు చేపట్టడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని అందుకు నిదర్శనమే మొరంచపల్లి నష్టమని, బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకష్ణ అన్నారు సోమవారం భూపాలపల్లి మండలంలోని మొరంచపల్లి గ్రామాన్ని సందర్శించి వంతెనను పరిశీలించి మాట్లాడారు... ముందస్తు జాగ్రత్తలు లేకపోవడం వల్లే మోరంచ పల్లె గ్రామంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం ఎక్కువగా జరిగిందన్నారు. ములుగు భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కలెక్టర్ ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం వల్లనే గ్రామస్తులు వరదలు చిక్కుపోయే ప్రమాదం వచ్చిందన్నారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి, సెక్రెటరీ సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం వరద దాటికి చనిపోయిన నలుగురికి ఒక్కొక్కరికి 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, తక్షణ సహాయం కింద ప్రతి కుటుంబానికి ఒక 50 వేల రూపాయలు ఆరు నెలల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 150 నుంచి 200 వరకు పాడి గేదలు మతి చెందాయో వారి కుటుంబాలకు రెండు లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. లోతట్టు గ్రామమైన మొరంచపల్లిని ఎత్తయిన ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, జిల్లా ఇంచార్జ్ కందికట్ల విజయ్, సీనియర్ నాయకుడు అంబాల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్, ఎంఎస్పి రాష్ట్ర అధికార ప్రతినిధి బొచ్చు తిరుపతి, జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న ,జిల్లా కోఆర్డినేటర్ నోముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొల్లి బాబు, మొలుగూరి రవీందర్, నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి, భూపాల పల్లి మండలం ఇంచార్జ్ అంతడుపుల సురేష్, పట్టణ కన్వీనర్ దోర్నాల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు,

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు షఫీ

నవతెలంగాణ - ములుగు

ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పరిష్కారం అవుతాయి అనుకుంటే ఇప్పటివరకు పట్టించుకోలేదని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ, ఉపాధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ములుగు కలెక్టరేట్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీగా తరలి వెళ్లిన జర్నలిస్టులు సీఎంకు డిమాండ్లతో కూడిన ఉత్తరాలను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన భూమిక కీలకమైందని, ముఖ్యమంత్రిగా జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను కేసీఆర్ నెరవేర్చాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అనారోగ్యానికి గురైన జర్నలిస్టులకు చికిత్స పొందే ఆర్థిక స్తోమత లేక మత్యువాత పడుతున్నారని అన్నారు. వారికి జిహెచ్ఎంసి కింద హెల్త్ కార్డులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పదేళ్ల పాలనలో హామీలకే పరిమితమై జర్నలిస్టులకు చేసిందేమీ లేదని, వారిని గుర్తించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండం రవీందర్ రెడ్డి టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కోశాధికారి బై కాని నటరాజ్, చిన్న పత్రికల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతిరి బిక్షపతి ,సీనియర్ జర్నలిస్టులు కొండి మహిపాల్, రంగిశెట్టి రాజేందర్, తీగల యుగేందర్ , నర్ర రఘువీర్, భూక్య సునీల్ సంపత్ రావు, మాట్ల సంపత్, జాలిగం శ్రీనివాస్, శరత్, హరి, సతీష్ రాజు సజన్ సుమన్ రామస్వామి, రాజు సుమన్, రమేష్, వెంకన్న, ప్రభాకర్. కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



కృష్ణమూర్తి నగర్ను ఆల్ ఇండియా బృందం సందర్శన

నవతెలంగాణ- లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల-పటేల్ గూడెం గ్రామాల సమీపంలో కాచం కష్ణమూర్తి నగర్ను సోమవారం ఆల్ ఇండియా కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు అన్ననుముల్లా,ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం కార్యాదర్శి వెంకట్ బందం సందర్శించి పరిశీలించారు. ప్రజావ్యతిరేక విధానాలను అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి మండల కమిటీ సభ్యులు దేవదానం శంకరయ్య రమేష్ నాయకులు యాదగిరి సోమయ్య గుడిసె వాసులు తదితరుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ శిబిరానికి ఎంపీటీసీ

వీగిపోనున్న అవిశ్వాసం ?

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపిటిసిముగ్గురు కాంగ్రెస్ శిబిరానికి చేరడంతో ఎంపిపి అవిశ్వాసం వీగిపోనున్నట్లు తెలుతోంది ఇటీవల ఎంపీటీసీ చల్లా రమణ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ ఎంపీటీసీలు కలిసిజులై నెల 6వ తేదీన అవిశ్వాసాన్ని ప్రతిపాదించి ఆర్డిఓ కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు ఆగస్టు 2న బలన్నిరూపణకు తేదీ ఖరారైన విషయం తెలిసిందే. అవిశ్వాస బల నిరూపణకు రెండురోజులు మిగలడంతో సోమవారం అనూహ్యంగా మలుపు తిరిగింది. గత కొన్ని రోజుల క్రితం ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు అధికార పార్టీ నేతలు రంగం సిద్ధం చేసి పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరిగింది. ఇప్పటికే అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఈ మేరకు అధికార పార్టీ ఎంపీటీసీలు క్యాంపు నిర్వహించి గత 25 రోజులలో నుండి క్యాంపు లోనే ఉంటున్నారు ఇలాంటి తరుణంలో పదవిని కాపాడుకోవడం కోసం ఎంపీపీ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గతంలో సూరారం కాంగ్రెస్ ఎంపీటీసీ మడక తిరుమల ఎంపీపీ పై అవిశ్వాసానికి బీఆర్ఎస్కి చెందిన చల్ల రమణ ఎంపిపి పదవిని ఆశించగా ఆమెకు మద్దతుగా ఎంపిటిసి చల్ల రమణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంపుకు తమవంతు మద్దతుగా సహకరిస్తానని మాట ఇచ్చినట్టు సమాచారం. మహాదేవపూర్ మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలు ఉండగా గత ఎన్నికల్లో 5 ఎంపీటీసీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా మిగతా 4 స్థానాల్లో కాంగ్రెస్ కు చెందిన అభ్యర్థులు గెలుపొందారు. ఎన్నికల అనంతరం చల్ల రమణ బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు నిర్ణయం మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ శిబిరంలో ముగ్గురు ఎంపీటీసీలు ఆధ్వర్యంలో ఉన్నట్లు తెలిసింది గత కొద్ది రోజులుగా అనూహ్య మలుపులు తిరుగుతున్న అవిశ్వాస తీర్మాణం వీగిపోనుంది. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూరారం ఎంపీటీసీ భర్త మడక ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మేరకు నడుచుకుంటామని వెల్లడించడంతో చల్ల రమణకు ఇస్తున్న మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడైంది ఏ పార్టీకి చెందిన ఎంపీటీసీలు ఆ పార్టీ గూటికి చేరడంతో రేపు నిర్వహించే బల నిరూపణ వీగిపోనుంది ఈ మేరకు ఎంపీపీగా రాణి బాయి ఎంపిపిగా కొనసాగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

ఎమ్మెల్సీ కవితను కలిసిన జాగృతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవీందర్

నవతెలంగాణ - ములుగు

భారత జాగతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను భారత జాగతి ములుగు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోరిక రవీందర్ సోమవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మధ్య కాలంలో ములుగు జిల్లా కురిసిన భారి వర్షాలకు జిల్లాలో జరిగిన పరిణామాలను గూర్చి వివరించారు.ములుగు జిల్లాలో వరద ఉధతికి జరిగిన ఆస్తి,ప్రాణ నష్టం వివరాలను తెలిపారు. ములుగు జిల్లా కు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి జిల్లా ప్రజలను ఆదుకోవాలని రవీందర్ కోరారు.

అంటూ వ్యాధులు సోకుతున్నాయి... తరలి వెళ్లాలి

ఏఎస్పి సంకీర్త్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

అంటువ్యాధులు విష జ్వరాలు సోకే అవకాశాలు ఉన్నాయని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఏ ఎస్ పి సంకీర్త్ వరద బాధితులను కోరారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఏఎస్పి సిబ్బందితో కలిసి సోమవారం కొండాయి, మల్యాల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు వెళ్లారు. వర్షాకాలం సీజన్ పూర్తి కాలేదని ఇంకా వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని దాంతో గ్రామాల్లో విష జ్వరాలు ప్రభలే అవకాశాలున్నాయన్నారు. విద్యుత్ సౌకర్యం లేదని ఇంకా గ్రామంలో దుర్వాసన లేస్తుందని ప్రజలు అనారోగ్యం పాలు అవుతారని ఏఎస్పీ సూచించారు. కాగా ప్రజలు మాత్రం మేము ఇక్కడ నుంచి వెళ్ళమని తెలిపారు. ప్రభుత్వం మాకు సురక్షిత ప్రాంతాల్లో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్ని సదుపాయాలు కల్పించాలని ప్రజలు పోలీసులకు తెలిపారు. స్థానిక సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు కూడా పోలీసులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు .సురక్షిత ప్రాంతానికి వెళ్లడమేమంచిదని ప్రజలకు సర్పంచ్ తెలిపారు. అయినా బాధితులు వినిపించుకోకపోవడంతో పోలీసులు కూడా ఏమీ చేయలేకపోతున్నారు. ఏఎస్పి వెంట ఏపీవో వసంతరావు,, ఎస్ఓ రాజకుమార్ ,ఎంపీడీవో కుమార్ తదితరులు ఉన్నారు.

జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడిగా సిద్దుల సుదర్శన్

నవతెలంగాణ - స్టేషన్ఘన్పూర్



జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడి గా మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సిద్దుల సుదర్శన్ను నియమించినట్లు, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గ కేంద్రం లో సోమవారం సుదర్శన్ విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలు గుర్తిం చి జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల సమస్యలు పరిష్కరించి చేనేత సంఘం బలోపేతానికి కషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని, 50ఏండ్లు పైబడిన చేనేత కార్మికులకు వద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని కోరారు. అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున, రాష్ట్ర కార్యవర్గానికి కతజ్ఞతలు తెలిపారు.

సీఐని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

నవతెలంగాణ - స్టేషన్ఘన్పూర్



నూతనంగా విధుల్లో చేరిన జేఎస్ రూరల్ సీఐఎడవెల్లి శ్రీనివాస్ ను యూత్ కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మస్సి చంద్రమౌళి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ నాయకులు పొన్న రాజేష్, కుమార్, సజన్ పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ ముట్టడికి జీపీ సిబ్బంది

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది సోమవారం చలో కలెక్టరేడ్ ముట్టడికి బయలుదేరి వెళ్లారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినటు గ్రామపంచాయతీ వర్కర్ల మండలాల అధ్యక్షులుఠాకూర్ కేసర్ సింగ్, గౌరవ అధ్యక్షులు వంగల రాజమౌళి, ఐదుమండలాలు ఇన్చార్జి రాజబాబు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరన్ కుమ్మరి రాజు కుమార్ కోరారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పేద వర్గాలకు చదువును దూరం చేసే నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలని కోరుతూ ఆగస్టు 1 వ తేదిన "ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం తీసుకుని వస్తుందని ప్రభుత్వ విద్యను నష్టం చేసి ప్రైవేట్, కార్పోరేట్ సెక్టార్ లాభం చేసే చర్యలను తీసుకుని వస్తుందని దీనిలో భాగంగా ప్రాథమిక విద్యారంగంలో డ్రాఫట్స్ పెంచేలా మళ్ళీ



వర్ణ వ్యవస్థ కుల వ్యవస్థ తీసుకుని వచ్చే విధానాన్ని తీసుకువస్తుందన్నారు. పరిశోధన, ఫెలోషిప్ప లేకుండా వీదేశీ యూనివర్సిటీలే ఈ దేశంలోకి స్వేచ్చగా వచ్చే విధానాలు ఈ నూతన విద్యావిధానం పేరుతో అమలు చేయాలని చూస్తున్నారన్నారు. యూజీసీ రద్దు చేసి ప్రైవేట్, ప్రభుత్వ వ్యక్తులు భాగస్వామ్యం తో గవర్నింగ్ బాడీని తెవడం అంటేనే విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ చేయడమే అన్నారు. ఆరెస్సెస్ ఎజెండా విద్యరంగంలో అమలు చేసే విద్యావిధానం నూతన విద్యావిధానం అందుకే సిలబస్ మార్పులు తెచ్చి జాతీయోద్యమ వీరుల చరిత్రలు మార్చడం, డార్విన్ సిద్దాంతం మార్చడం లాంటివి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు విభజన హామీలను అమలు చేయడం లేదు విభజన హామీలు ఇచ్చిన ఉన్నత విద్యాసంస్థల ను ఇవ్వడం లేదన్నారు. గిరిజన యూనివర్శిటీనీ కేటాయించడం లేదు. నిధులు లేవు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను బిజెపి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంది. ఈ రాష్ట్ర యూనివర్శిటీల విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్ ఇవ్వడం లేదన్నారు. మోదీ వచ్చిన దగ్గర నుండి ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయలేదు. ఈ అన్ని అంశాలను నిరసనగా ఎస్ఎఫ్ఐ ఆగస్టు 1న ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, విజయవంతం చేయాలన్నారు.

ఇల్లు కూలిన వారిని ఆదుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంతో పాటు గ్రామాలలో కూలిన ఇండ్ల యజమానులను సహాయం చేయడానికి మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు ,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బచ్చన్నపేట మండలకేంద్రంలో ఇళ్లను పరిశీలించి అనంతరం మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల మండలం లో ఉన్నటువంటి 26 గ్రామాలల్లో దాదాపుగా 70 నుండి 80 వరకు ఇండ్లు పూర్తిగా కూలిపోయినవి పాక్షికంగా 20 ఇండ్ల వరకు కూలిపోయినవి ,వాళ్ళు ఉండడనికి గూడు లేని పరిస్థితుల్లో ఉన్నారు, వారిని ప్రభుత్వం వెంటనే అదుకోవలని ,అలాగే రైతులు వేసిన పంట పొలాలలో వరదల వల్ల ఇసుక దిమ్మెల వల్ల నష్టపోయిన రైతు లను ఆదుకో వాలని అన్నారు. నష్ట సంబంధిత అధికారులకు చెప్పి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, టౌన్ ప్రెసిడెంట్ కోడూరీ మహాత్మా చారి, జిల్లా బీసీ సెల్ వైస్ ఛైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మండల బీసీ అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగ రావు, మండల కోశాధికారి దేవరకొండ రమేష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ లు దాచేపల్లి రాజయ్య, రమేష్, మండల కార్యదర్శి శ్రీనివాస గౌడ్ పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి సేవా భారతి మహిళా క్లబ్ ఆవిర్భావం

నవతెలంగాణ-పాలకుర్తి

క్లబ్ అధ్యక్షులు వీరమనేని సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా మహిళా క్లబ్ ను ముఖ్య అతిధులతో ప్రారంభించారు,సుమారు 25 మంది మహిళలు సమాజ సేవ లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తమ్మెర లక్ష్మినరసింహ రావు, జిల్లా కోశాధికారి వనం గోపాల్ రావు, క్లబ్ విస్తరణ అధ్యక్షులు లాయర్ ప్రసాద్ రావు, జిల్లా నాయకులు, కష్ణ జీవన్ బజాజ్ అజీత్,జయశ్రీ, హరికిషన్ రెడ్డి, ప్రాంతీయ నాయకులు శారదా, కదిరే రాజశేఖర్ రెడ్డి, పద్మజ రావు, క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాఘవ రావు, డాక్టర్ మంద బుచ్చిరెడ్డి,రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, జోన్ చైర్మన్ నంగునూరి రవీందర్, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, జైన రమేష్ , జైపాల్ రావు, స%శీ%ధాన కర్త గా రాపాక రమేష్,శీల చంద్రశేఖర్,చిదురాల మహేందర్, పన్నీరు సారంగపని,మాచర్ల పుల్లయ్య,వీరమనేని యాకాంతరావు, బొబ్బల అశోక్ రెడ్డి, పోగు శ్రీనివాస్, అబ్బాస్ అలీ, తాళ్ల ఉప్పలయ్య, కారుపోతుల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

బాధ్యులైన టీచర్లపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల



అంగన్వాడీ కేంద్రాల్లో నిత్యవసర వస్తువులు కోడిగుడ్లు అమ్ముకుంటున్న అంగన్వాడీ టీచర్లపై పై అధికారులు చర్య తీసుకోవాలని ఓ అందుడు ఆవేదన ఆరోపించాడు. మండలంలోని జడలు పేట గ్రామంలో గల 3 అంగన్వాడి కేంద్రాల్లోని టీచర్లు కేంద్రంలో ప్రజలకు పంపిణీ చేసే నిత్యవసర సరుకులు కోడ గుడ్లు పంచకుండా కిరాణం షాపుల్లో అమ్ముతున్నారని ఆరోపించాడు. అందుడైన నాకు సరుకులు కోడి గుడ్లు ఇవ్వడం లేదని తెలిపారు. సంబంధిత సూపర్వైజర్ జిల్లా అధికారులు వారిపై చర్య తీసుకోవాలని కోరారు.

నాసిరకం పనులు...నాణ్యతకు తిలోధకాలు



డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో నిబంధనలకు నీళ్లు
అధికారుల పర్యవేక్షణ కరువు
నాసిరకం మెటీరియల్‌తో
నడుస్తున్న డ్రైనేజీ పనులు

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం దామరకుంట గ్రామంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఆడింది ఆటగా పాడిందే పాటగా తయారైంది. పనులపై పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్లకు తలొగ్గి ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో నిర్మాణం చేపడుతున్న డ్రైనేజీ పనులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నాణ్యమైన సిమెంటు, ఇసుక, కంకర వాడకపోవడమే కాకుండా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో డ్రైనేజీ నిర్మాణం మూడు నాళ్ల ముచ్చట మారే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయక పోవడంతో సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టానుసారం గా నాణ్యత లోపంతో పనులు చేపడుతున్నారనీ స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక పీటు లోతు కంకర వేసి దానిపైన ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్ తో సిమెంట్ వేయవలసి ఉంది. కానీ కాంట్రాక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మక్కై ఫీటకు బదులు 7-8 ఇంచులే ఇసుక, సిమెంటు, కంకర వేస్తున్నారు. 8 పీట్లకు బదులు కొన్నిచోట్ల ఐదు ఆరు ఫీట్లు ఇష్ట రాజ్యాంగా వేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారుల నిర్మాణం పనులు జరిగేటప్పుడు లేకున్నా కూడా కాంట్రాక్టర్ ఇంజనీరింగ్ అవతారమెత్తి తన ఇష్టారాజ్యంగా నిర్మాణ పనులు చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం వెను కున్న ఆంతర్యం ఏమిటి? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజ్ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ మూడు నెలల క్రితం సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాసిరకంగా పనులు చేసి గ్రామంలోని ఓ ప్రజా ప్రతినిధి అండదండతో బిల్లులు తీసుకున్నారని ఆరోపణ ఉన్నాయి. అయినా కూడా అదే కాంట్రాక్టర్ కు తిరిగి డ్రైనేజ్ కాంట్రాక్టు పనులు ఇవ్వడం పలు విమర్శలకు తావు ఇస్తుంది. అధికారులు కాంట్రాక్టులతో కుమ్మక్కై ముడుపులు పుచ్చుకుంటున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఈ నాసిరకం పనులు చేయడం వల్ల మూడు నాల్లముచ్చటకే పరిమితం అవుతుందని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు పర్యవేక్షించి నాణ్యతతో కూడిన పనులు చేయించాలని కోరుతున్నారు.

అమ్మకానికి పశు వైద్య మందులు !

ప్రభుత్వం మందులను బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్న వైనం
వ్యాక్సిన్ వేసి పైసల్ వసూల్ చేసిన వెటర్నరీ ఔట్సోర్సింగ్ సిబ్బంది

నవతెలంగాణ - కాటారం



వర్షాకాలం ప్రారంభం కావడంతో పశువులకు గాలికుంటు వ్యాధి, జబ్బు వాపు, సొల్లు రోగం, దొబ్బ రోగం తదితర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉండడంతో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే పశు వైద్య మందులు బ్లాక్ మార్కెట్కు తరలిపోతున్నాయి. కాటారం మండలంలోని 24 గ్రామపంచాయతీల గాను కాటారం, ఒడపిలివంచ, ధన్వాడ గ్రామాల్లో పశు వైద్యశాలలు ఉండగా దామరకుంట గ్రామంలో సబ్ సెంటర్ ఉంది. ఇటీవల దామరకుంట సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఉద్యోగికి ప్రమోషన్ రావడంతో ఇతర ప్రాంతానికి వెళ్లిపోయాడు. కాగా దామరకుంట గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం దామరకుంట గ్రామంలో ప్రభుత్వం నుంచి వచ్చిన రక్షక్ భూటంగ్ అనే వ్యాక్సిన్ ను వెటర్నరీ ఔట్సోర్సింగ్ సిబ్బంది గొర్రెలకు వ్యాక్సిన్ వేసి గొర్ల కాపర్లు నుండి పైసలు వసూలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ సిబ్బంది ప్రభుత్వం నుండి వచ్చే వ్యాక్సిన్లు, మందులను ప్రైవేటు వ్యక్తులకు అందజేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గొర్ల కాపర్లు ఆరోపిస్తున్నారు. గొర్ల కాపర్ల నుండి పైసల్ వసూలు చేసిన వెటర్నరీ అవుట్ సోర్సింగ్ సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని గొర్ల కాపరులు కోరారు. ప్రభుత్వం నుండి వచ్చే విలువైన మందులను బ్లాక్ మార్కెట్ తరలుతున్నయాంటానికి ఇదే నిదర్శనం అని వారు పేర్కొన్నారు.

నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి గ్రామపంచాయతీలో 2022 జనవరి నుండి 2023 జనవరి వరకు పని చేసిన పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీకి చెందిన నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలంగాణ మాల మహానాడు జిల్లా అదికార ప్రతినిధి బోడ శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కార్యదర్శి పని చేసిన కాలంలో పంచాయతీకి చెందిన జనరల్, ఎన్ఆర్ఈజీఎస్, 14వ, 15వ, ఫైనాన్స్ నిధులకు చెందిన లక్షలాది రూపాయలను ఎలాంటి అభివద్ధి పనులు చేయకుండానే డ్రా చేసుకున్నట్లు ఆరోపించారు. నిధుల దుర్వినియోగానికి సంబందించి పలు మార్లు గ్రామస్తులు వీడీసీ సభ్యులు కార్యదర్శిని నిలదీసినా స్పందించలేదని ఈ విషయమై మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ, ఎంపీఓలకు పిర్యాదు చేసినా స్పందించ కుండా కార్యదర్శికి వత్తాసు పలుకుతూ 2023 ఫిబ్రవరి నుండి నర్సాపురం బోరు గ్రామానికి చార్జ్ ఇచ్చి ఇక్కడ నుండి బదిలీ చేశారని ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ, ఎంపీవోల పాత్ర ఉందని బోడ శ్రీనివాస్ ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిలకు గ్రామస్తులు పిర్యాదు చేయనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

ఉప దళిత కులాలకు దళితబంధు కల్పించాలి

నవతెలంగాణ-మల్హరావ్



ప్రభుత్వం దళితుల అభివద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకంలో భాగంగా మొదటి ప్రాధా న్యతలో 40 శాతం ఉప దళిత కులాలకు ప్రాధాన్యత కల్పించాలని సోమవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ఉప దళిత కులాల సంఘాల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బానాల రాజారయ్ డక్కలి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపు టకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉప కులాల్లో అత్యంతగా వెనుక బడిన వారిలో సింధు, డక్కలి, మోచి. మాస్టిన్, వోలియా, దాసరి, దొంబర, బైండ్ల, మాలజంగం, మాదసికురవ, మితలయ్యవార్లు, సమగర, బేడబుడుగ జంగం. మాంగు, మహరి, నేతకాని, గోసంగి తదతర దళిత ఉప దళిత కులాలకు దళిత బంధు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ గడ్డం మారుతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న పల్లెలు

చెత్త చెదారం తో పేరుకు పోయిన వైనం
విషం చిమ్మే రాకాసి రోగాలతో
పొంచి వున్న ప్రమాదం

నవతెలంగాణ-వాజేడు





మండలంలో పారిశుద్య పనులకు గత నెల రోజులుగా కుంటపడింది. దీంతో రాకాసి రాక్షసి డెంగ్యూ, మలేరియా,డయేరియా వంటి ప్రాణాంతక రోగాలు ప్రభలే ప్రమాదం పొంచి వుంది.ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు వచ్చిన గోదావరి వరద ముంపుకు కొట్టుకు వచ్చిన చెత్తచెదారం తో పాటు పంచాయతీ కార్మికులు లేమి తో కుంటపడిన పారిశుద్యంతో గ్రామాలు కంపు కొడుతున్నాయి. గత 20 రోజులు గా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో గ్రామాల్లో పారిశుద్య పనులు నిలిచి పోయాయి. ఎక్కడ చూసిన పారిశుద్యం పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. పంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్ళటం తో రోజు వారి కూలీలను ఏర్పాటు చేసిన పూర్తి స్థాయిలో పారిశుధ్య పనులు జరగడం లేదు. రోడ్ల పై బ్లీచింగ్ కే పరిమితం అవడం తో గ్రామాల్లో చెత్త పేరుకుపోయి ప్రాణం తక రోగాలు ప్రభాలించే ప్రమాదం వుంది. ఇప్పట్లో పంచాయతీ కార్మికులు విధులకు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. గడిచిన రోజుల నుండి రాబోయే రోజులు వరకు లిగ్రామాలలో పారిశుద్యం "మద్యం"లిలాగ పాతుకుపోయి.లి గ్రామాల్లో రాకాసి రోగాలు విషం చీమ్మే పరిస్థితులు దాపురించాయి. అధికారులకు గ్రామాల్లో పారిశుధ్య పనులు కత్తిమీద సాములా మారాయి. రాబోయే ప్రమాదం నుండి మండల ప్రజానీకాన్ని రోగాలతో మంచాన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పూర్తి స్వచ్ఛతా గ్రామాలే స్వచ్ఛ సర్వేక్షన్ ప్రథమ లక్ష్యం

జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



పూర్తి స్వచ్ఛతా గ్రామాలే స్వచ్ఛ సర్వేక్షన్ ప్రథమ లక్ష్యం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. సోమవారం మండలం, సిరిపురం గ్రామంలో జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2023 పథకంలో భాగంగా జరుగుతున్న పనులను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇళ్ళు పూర్తి స్వచ్ఛత సాధించాలని అందుకుగాను గ్రామాల్లో రెండు గుంతల మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు, తడి చెత్త -పొడి చెత్త వేరు చేసే కార్యక్రమం, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం, మరుగుదొడ్లలో వై జంక్షన్ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలు రోజువారీగా పక్కాగా నిర్వహించాలని ఆయన స్థానిక అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించబడిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలు నిర్వహించే గ్రామాలలో ప్రత్యేక అధికారులకు కేటాయించిన విధులను పక్కాగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్డిఓ జి.రామ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారిని కేఆర్ లత, జిల్లా వెల్ఫేర్ అధికారిని జయంతి, స్వచ్ఛభారత్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కరుణాకర్, ఎంపిడిఓ సురేందర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు. మండలంలోని నవాబుపేట రిజర్వాయర్ ను సందర్శించారు, వర్షాల కారణంగా వచ్చిన వరద నీటి వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక తాసిల్దార్ వినయలత, తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలి

లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు
పర్శరాములు ,పూర్ణచందర్
లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా
సోమేశ్వరరావు, యాకన్నా

నవతెలంగాణ -పాలకుర్తి:



లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలని లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు కన్నా పర్శ రాములు, పోకల పూర్ణచందర్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి2023-24 సంవత్సరం కార్యవర్గం 23వ నూతన అధ్యక్షుడిగా వీరమనేని సోమేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి గా జోడు యాకన్నా, కోశాధికారి గా గజ్జి సంతోష్ కుమార్ తో పాటు క్లబ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు కన్నా పరశురాములు, పోకల పూర్ణచందర్ లు ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి లయన్స్ క్లబ్ 23 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి క్లబ్బ్ కు మంచి గుర్తింపును తెచ్చారని అన్నారు. నూతనముగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గం కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి క్లబ్బ్ కుమంచి పేరు తీసుకురావాలన్నారు. లయన్స్ క్లబ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్నాయని ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఈ నెలలోనే 40 లక్షలు గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు నేతత్వంలో జిల్లా వ్యాప్తంగా వున్న క్లబ్ ల ద్వారా మరో 40 లక్షలు సేకరించి సుమారు 80 లక్షలతో వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. బాడీ ఫ్రీజర్స్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు, సిమెంట్ బెంచీలు,అన్నదానం, రక్త దాన శిభీరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, పాలకుర్తి పరిధిలో మూడు బాడీ ఫ్రీజర్లు, బెంచీలు నోటుబుక్స్ లు 5 లక్షలతో శాశ్వత ప్రాజెక్ట్ ల కింద లయన్స్ క్లబ్ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.జనగామ చంపక్ హిల్స్ లోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రి లో గత నెలరోజులుగా ప్రతి రోజు సుమారు 300 మందికి అల్పాహారం ,అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. సేవభావం గల దాతలు కుడా ముందుకు రావాలని లాయనిజం లో చేరాలని కోరారు.